RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 279 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శనివారం 18, ఫిబ్రవరి 2023

పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
పత్రికా సిబ్బందికి
**శివరాత్రి పర్వదిన**
**శుభాకాంక్షలు**
-ఎడిటర్



Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## సీఎం కెసిఆర్‌కు
# శుభాకాంక్షల వెల్లువ

### ప్రధాని మోడీ సహా సీఎంల శుభాకాంక్షలు
### కెసిఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని తమిళసై శుభాకాంక్షలు

**హైదరాబాద్,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులు సీఎం కేసీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. 'తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జన్మదిన దిన శుభాకాంక్షలు. చిరకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థిస్తున్నాను' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ తమిళసై శుభాకాంక్షలు చెప్పారు. కెసిఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా సీఎం కేసీఆర్‌కు ఫోన్‌లో శుభాకాంక్షలు చెప్పారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ సిఎం మాన్తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సీఎం కేసీఆర్‌కు శాసనసభ స్పీకర్ పోచారం మిగతా... 2లో






## మోడీకి రెండో తరగతి
# విద్యార్థి లేఖ

### సమాధానం పంపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** ప్రధాని మోడీకి చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ఎంతో మంది అభిమానులు ఉన్నారు. తాజాగా.. 2వ తరగతి విద్యార్థి రాసిన లేఖకు ప్రధాని మోడీ సమాధానం ఇవ్వడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నిజానికి.. హీరాబెన్ మృతిపై సంతాపం వ్యక్తం చేస్తూ 2వ తరగతి విద్యార్థి ప్రధాని మోడీకి లేఖ రాశాడు. బెంగళూరుకు చెందిన చిన్నారి రాసిన లేఖను బీజేపీ నేత ఖుష్బూ సుందర్ తన ట్విట్టర్‌లో పోస్టు చేశారు. ప్రధాని మోడీ తల్లి హీరాబెన్ గతేడాది డిసెంబర్ 30న కన్నుమూశారు. అదే రోజు 2వ తరగతి మిగతా... 2లో



## ఎమ్మెల్సీ కవిత
# బంగారు బోనం

### బల్కంపేట అమ్మవారికి ప్రత్యేక పూజలు
### మొక్కలు నాటిన మంత్రి జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్సీ కవిత హైదరాబాద్ లోని బల్కంపేట అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు. ముఖ్యమంత్రి పుట్టినరోజును పురస్కరించుకుని రాజశ్యామల పూజలు చేశారు. సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాని శిబిరాన్ని మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేశారు. కేసీఆర్ ఈ మట్టి బిడ్డ కావడం తమకు గర్వకారణమని మిగతా... 2లో



## హన్మకొండలో
# శివరాత్రి వేడుకలు

### హాజరు కానున్న గవర్నర్ తమిళసై

**హన్మకొండ,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** ఓరుగల్లులో జరిగే శివరాత్రి వేడుకల్లో గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ పాల్గొననున్నారు. మహా శివరాత్రి సందర్భంగా హనుమకొండలో ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తోన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుకలకు గవర్నర్ హాజరు కానున్నారు. అందుకోసం ఇండస్ ఫౌండేషన్ నిర్వాహకులు హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. మిగతా... 2లో

## బిబిసి ఆదాయంపై
# లెక్కల్లో అవకతవకలు

### ఆదాయా మార్గాలపై అందించని వివరాలు
### బీబీసీ కార్యాలయాలపై జరిపిన సోదాలపై సీబీడీటీ ప్రకటన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** ముంబై, ఢిల్లీ బీబీసీ కార్యాలయాలపై జరిపిన సోదాలపై సీబీడీటీ అధికారులు ( కీలక ప్రకటన విడుదల చేసింది. బీబీసీ ఆర్థిక లావాదేవీల్లో పలు అక్రమాలు జరిగాయని ఆదాయపన్ను శాఖ వెల్లడించింది. బీబీసీకి ఆదాయం ఎక్కడ నుంచి వస్తుందో సరైన వివరాలు అందించడం లేదని తెలిపింది. డాక్యుమెంట్లు తగిన సమయంలో చూపలేదని కూడా ఐటీ శాఖ అధికారులు తెలిపారు. ఎలక్ట్రానిక్ మిగతా... 2లో




## సుప్రీంకోర్టులో ఊరట

### ఎన్జీటి జరిమానాపై సుప్రీం కోర్టు స్టే
### పాలమూరు -రంగారెడ్డికి గ్రీన్ సిగ్నల్
### నీటి ప్రాజెక్ట్ పనులు కొనసాగించవచ్చన్న ధర్మాసనం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. జస్టిస్ సంజయ్ ఖన్నా, జస్టిస్ ఎమ్ ఎమ్ సుందరేష్ ధర్మాసనం విచారణ జరిపింది. 'తాగునీటి ప్రాజెక్టు' పనులు మాత్రమే కొనసాగించేందుకు అనుమతి ఇచ్చింది. 7.15 టీఎంసీల తాగునీరు పనులు కొనసాగించవచ్చని పేర్కొంది. తదుపరి విచారణను ఆగస్టుకు వాయిదా వేసింది. మరోవైపు.. ప్రతివాదులకు నోటీసులు మిగతా... 2లో






## అదానీ వ్యవహారంలో
## కేంద్రానికి సుప్రీంకోర్టు షాక్

### సీల్డ్ కవర్ కమిటీని తిరస్కరించిన ధర్మాసనం
### కమిటీని తామే వేస్తామన్న చీఫ్ జస్టిస్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** హిండెన్ బర్గ్ అదానీ వ్యవహారంలో కేంద్రానికి సుప్రీంకోర్టు షాకిచ్చింది. కేంద్రం సూచించిన నిపుణుల కమిటీని సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. సీల్డ్ కవర్‌లో పేర్లు అంద జేయడాన్ని తప్పబట్టిన న్యాయస్థానం ఈ అంశంలో పూర్తి పారదర్శకత కోరుకుంటున్నట్లు చెప్పింది. ఒకవేళ సీల్డ్ కవర్‌ను కోర్టు మిగతా... 2లో

## మెడికల్ కాలేజీల్లో తెలంగాణకు...
# అన్యాయం...

### ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తీరు మరీ దారుణం
### విభజన ఒప్పందాలను తుంగలో తొక్కిన కేంద్రం
### మీడియా సమావేశంలో మండిపడ్డ హరీష్‌రావు

**సిద్దిపేట,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** మెడికల్ కాలేజీల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందని, ఆ అన్యాయంపై తాము కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఖమ్మం, కరీంనగర్‌కు మెడికల్ కాలేజీలు ఇవ్వమని కేంద్రం చెప్పడంపై ఆయన మండిపడ్డారు. తమకు మెడికల్ కాలేజీలు ఇవ్వమని చెప్పిన బీజేపీకి ఎందుకు ఓటు వేయాలో కరీంనగర్, ఖమ్మం ప్రజలు ఇప్పుడు ఆలోచిస్తారని అన్నారు. ఎంపి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డిలతో కలసి ఆయమన మీడియాతో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో ఉన్నదేమీ లేదని, మిగతా... 2లో






## అబద్దాలు చెప్పడంలోనూ
# కేంద్రమంత్రులు విఫలం

### ముగ్గురు మంత్రుల్లో అబద్దాల ప్రకటనలో తేడా
### నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** దేశ ఆర్థిక పరిస్థితిపైన, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలపై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి కేసీఆర్ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డీడీ డైలాగ్ పేరుతో విమర్శలు చేయడంపై మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. గురువారం దూరదర్శన్ నిర్వహించిన కార్యక్రమంలో నోటికొచ్చిన విమర్శలు చేయడంపై కేటీర్ ట్విటర్ వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణకు మెడికల్ కాలేజీల మంజూరు విషయంలో మిగతా... 2లో

## ప్రజానాడి




# ఎర్రబెల్లీ నోరు అదుపులో పెట్టుకో

### ఏదీ కనుసైగ చేసి చూడు శంకర్ నాయక్
### బిఆర్ఎస్ నేతల తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు
### మండిపడ్డ వైఎస్ షర్మిల

**మహబూబాబాద్,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** బిఆర్ఎస్ నాయకులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఎమ్మెల్యే శంకర్ నాయక్‌లపై వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఎర్రబెల్లి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని.. ఆడవాళ్లయితే మిగతా... 2లో





## భారత ప్రజాస్వామ్యాన్ని
# బలహీన పరచే కుట్ర

### అమెరికన్ ఇన్వెస్టర్ జార్జి సోరోస్ వ్యాఖ్యలపై స్మృతి ఆగ్రహం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** అదానీ అంశంపై అమెరికాకు చెందిన బిలియనీర్ ఇన్వెస్టర్ జార్జి సోరోస్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి స్మృతి ఇరానీ మండిపడ్డారు. కొన్ని విదేశీ శక్తులు మన ప్రజాస్వామ్యాన్ని టార్గెట్ చేసుకుని బలహీన పరచేందుకు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. భారత ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచేందుకు ఎవరెన్ని దుష్ట పన్నాగాలు పన్నినా ప్రధాని మోదీ మిగతా... 2లో

## ఎమ్మెల్యేలకు ఎరకేసులో
# చుక్కెదురు..!

### హైకోర్టు తీర్పుపై స్టేకు సుప్రీం నిరాకరణ
### తదుపరి విచారణ 27కు వాయిదా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి షాక్ తగిలింది ఎమ్మెల్యేల ఎర వ్యవహారంపై దాఖలైన పిటిషన్లను శుక్రవారం ధర్మాసనం విచారణ జరిపింది. హైకోర్టు తీర్పుపై స్టే మిగతా... 2లో





## సిరియాలో మరోసారి భూకంపం

### 41 వేలు దాటిన మృతుల సంఖ్య

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(ప్రజామంటలు): పదిరోజుల క్రితం ప్రకృతి సృష్టించిన తీవ్ర నష్టం నుంచి ఇంకా కోలుకోని సిరియాలో మరోసారి భూకంపం వచ్చింది. గురువారం రాత్రి 10.47 గంటలకు ఇడ్లిబ్ ప్రావిన్స్‌లో భూమి కంపించింది. దీని తీవ్రత 5.4గా నమోదయిందని సిరియా జాతీయ భూకంప కేంద్రం వెల్లడించింది. దీనిప్రభావంతో రాజధాని డమాస్కస్, ఉత్తర ప్రావిన్స్ అలెప్పోలో కూడా ప్రకంపణలు చోటుచేసుకు న్నాయని తెలిపింది. భూఅంతర్భాగం 18.8 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభ వించాయని వెల్లడించింది. ఇడ్లిబ్ నగరానికి 61 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందని పేర్కొన్నది. 30 నిమిషాల వ్యవధిలోనే వాయువ్య తీర ప్రావిన్స్ అయిన లటాకియాలో కూడా భూమి కంపించిందని వెల్ల డించింది. రాత్రి 11:17 గంటలకు 3.4 తీవ్రతతో భూకంపం వచ్చిందని తెలిపింది. లటాకియాకు 50 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్ర ఉందని, 46 కిలోమీటర్ల లోతులో భూ ప్రకంపణలు చోటుచేసు కున్నా యని చెప్పింది. ఈనెల 6న టర్కీ, సిరియాలో భారీ భూకంపం సంభవిం చిననాటి నుంచి నేటి వరకు మృతుల సంఖ్య 41 వేలు దాటిందని అంచనా వేశారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రకృతి ప్రకోపానికి ఇప్పటివరకు 41 వేల 732 మంది మరణించారు. ఇందులో టర్కీలోనే 38,044 మంది ఉండగా, సిరియాలో 3688 మంది ఉన్నారు. అయితే సిరియా ప్రధాన భూభాగంలో 1414 మంది మంది మరణించారని, మరో 2357 మంది గాయపడ్డారని ఆ దేశ ఆరోగ్యశాఖ వెల్లడించింది.

## హాజరు కానున్న గవర్నర్ తమిళసై

మొదటి పేజీ తరువాయి..

ఈ శివరాత్రి మహోత్సవాలకు గవర్నర్ తమిళి సైతో పాటు అవధాని మాడుగుల నాగఫణిశర్మ, సినీ డైరెక్టర్ విజయేంద్ర ప్రసాద్, సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ కూడా హాజరుకానున్నారు. ఓరుగల్లు వైభవం ప్రతిబింబించేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఇండస్ ఫౌండేషన్ ఛైర్మన్ రాకేష్ రెడ్డి, నరహరి వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. జాగరణ కోసం పెద్ద ఎత్తున తరలి వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## అదానీ వ్యవహారంలో కేంద్రానికి సుప్రీంకోర్టు షాక్

మొదటి పేజీ తరువాయి..

అంగీకరిస్తే ప్రభుత్వం నియమించిన కమిటీకి ఓకే చెప్పినట్లు అవుతుందని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. తాము అలా జరగాలని కోరుకోవడం లేదన్న ఆయన.. అదానీ ఇష్యూలో తామే కమిటీ వేస్తామని స్పష్టం చేశారు. కమిటీలో సభ్యులుగా ఎవరుండాలో జడ్జీలే ఫైనల్ చేస్తారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు చెప్పారు. మరోవైపు సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో కాకుండా రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేస్తామని సీజే ధర్మాసనం ప్రకటించింది. హిండెన్ బర్గ్ నివేదికతో అదానీ స్టాక్ పతనం అనంతరం ఇన్వెస్టర్ల సంపదను రక్షించేందుకు పటిష్ట యంత్రాంగం అవసరమని సుప్రీంకోర్టు సూచించింది. దీనికి సంబంధించి జడ్జి నేతృత్వంలో ఎక్స్ పర్ట్ కమిటీ సభ్యుల పేర్లు సూచించాలని గతవారం కోర్టు కేంద్రానికి చెప్పింది. ఈ క్రమంలోనే సెబీని మరింత పటిష్ఠం చేసేందుకు ప్యానెల్ ఏర్పాటుకు కేంద్రం రెడీ అయింది. అయితే కమిటీ ప్రతిపాదనలను సీల్డ్ కవర్ లో అందించడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ధర్మాసనం సొంతంగా ప్యానెల్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది.

## భారత ప్రజాస్వామ్యాన్ని బలహీన పరచే కుట్ర

మొదటి పేజీ తరువాయి..

నాయకత్వంలో బలంగా ఎదుర్కొంటామని అన్నారు. శుక్రవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, జార్జి సోరోస్ తన వ్యక్తిగత అవసరాల కోసం ప్రభుత్వాన్ని ప్రభావితం చేయాలనుకోవడం ఆయన ప్రకటనలో స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ప్రధాని మోదీ వంటి వారిని టార్గెట్‌గా చేసుకునేందుకే ఆయన బిలియన్ డాలర్ల ఫండింగ్ ప్రకటించినట్టు మంత్రి విమర్శించారు. ఇండియాలో ప్రతి ఐదేళ్లకు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వాన్ని ఎన్నుకుంటున్నామని స్మృతి ఇరానీ గుర్తు చేశారు. దేశ ప్రజాస్వామ్యం ఎప్పటికీ చెక్కుచెదరదని అన్నారు. జార్జి సోరోస్ తన శక్తియుక్తులను ఇండియాకు కాకుండా తన దేశానికి లబ్ధి పొందేందుకు ఉపయోగిస్తుంటారని, అదానీ గ్రూప్ అంశంపై ఆయన ఆలోచనా ప్రక్రియ, ప్రకటనలను భారతీయులంతా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 'ప్రపంచంలోనే ఐదవ బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగడంపై ప్రధాని మోదీని అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులతో పాటు, ఇంగ్లాడ్ ప్రధాని బహిరంగంగా ప్రశంసించారు. ఇలాంటి తరుణంలో ఒక సామ్రాజ్యవాద పెట్టుబడిదారు వ్యాఖ్యలు వెలుగుచూశాయి' అని స్మృతి ఇరానీ అన్నారు. జార్జి సోరోస్ ఎవరికి నిధులు ఇస్తున్నారనే విషయం మీడియా వ్యక్తులందరికీ బాగా తెలుసునని, ఆయన మోదీని లక్ష్యంగా చేసుకున్నారని, భవిష్యత్తులో కూడా ఆయన టాగంట్ అదే విధంగా ఉండబోతోందని చెప్పారు.

## ఎర్రెబెల్లీ నోరు అదుపులో పెట్టుకో...

మొదటి పేజీ తరువాయి..

మనుషులు కాదా? అన్యాయాలపై మాట్లాడకూడదా అని ప్రశ్నించారు. ఎర్రబెల్లిపై తాము చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నామన్నారు. దమ్ముంటే పబ్లిక్ ఫోరమ్ పెట్టాలని ఎర్రబెల్లికి సవాల్ విసిరారు. ఎర్రబెల్లి సుద్దపూస అయితే ప్రజల మధ్య నిరూపించుకోవాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లా నెల్లి కుదురు మండల కేంద్రంలో మాట్లాడిన షర్మిల ఎర్రబెల్లిపై మాటల తూటాలు పేల్చారు.' పక్క నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు ఉన్నాడు. ఆయన భూ ఆక్రమణల గురించి మాట్లాడితే.. ఆడదానివి అలా మాట్లాడకూడదని అంటున్నాడు. ఆడవాళ్లయితే మాట్లాడకూడదా? ఆడది మనిషి కాదా? ఎర్రబెల్లి ఒళ్లుదగ్గర పెట్టుకొని మాట్లాడు. అవుతాపూర్ గ్రామంలో వైఎస్సార్ విగ్రహా ఆవిష్కరణకు వచ్చిన మహిళల లిస్ట్ తీయమని ఎర్రబెల్లి చెప్పారంట. వాళ్లకు పెన్షన్‌లు ఆపుతారంట. ప్రభుత్వ పథకాలు ఆపుతారాంట. ఎవడబ్బ సొమ్మనుకుంటున్నావ్ ఎర్రబెల్లి నీ అబ్బ సొమ్మా. మీ పెత్తనం ఏంటి? మీ జాగీరా?' అంటూ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. కనుసైగ చేస్తే చాలు తమ పార్టీ కార్యకర్తలు తరిమి కొడతారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేసిన వ్యాఖ్యలకు కూడా షర్మిల కౌంటర్ వేశారు. శంకర్ నాయక్ సైగ చెయ్యి.. ఎవడొస్తాడో చూస్తా అంటూ సవాల్ విసి రారు. మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది కాదు ఈ వైఎస్సార్ బిడ్డ అని ధ్వజమెత్తారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో మాట్లాడిన షర్మిల.. ఎమ్మెల్యే శంకర్ నాయ క్‌పై మాటలతో ఎదురు దాడి చేశారు.' శంకర్ నాయక్ బెది రించే ధోరణిలో మాట్లాడుతున్నాడు. పాదయాత్రను అడ్డుకునేలా కార్యకర్తలను ఉసి గొల్పుతున్నారు. శంకర్ నాయక్ సైగ చెయ్ ఎవగడొస్తాడో చూస్త. మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది కాదు ఈ వైఎస్సార్ బిడ్డ. ప్రజల పక్షాన నిలబడి, కొట్లాడుతున్నందుకు భయపడాలా..?. మీరు చేసిన మోసాలు ఎత్తి చూపిస్తున్నందుకు భయపడాలా..?. మీనోరు తెరిస్తే చాలు అన్ని అబద్ధాలు. శంకర్ నాయక్ ఒక కబ్జా కోర్. జనాల దగ్గర భూములు గుంజుకోడమే ఆయనకు తెలుసు.' 'అంటూ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు.

# ఎమ్మెల్సీ కవిత బంగారు బోనం

మొదటి పేజీ తరువాయి..

హరీశ్ రావు అన్నారు. తెలంగాణ సాధించిన కారణజన్ముడ న్నారు. రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. తెలంగాణ ప్రజలు ఆత్మగౌర వంతో బతికేలా ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారని వెల్లడించారు. సూర్యాపేటలో ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను



ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మంత్రి జగదీశ్‌రెడ్డి మొక్కలు నాటారు. నల్లగొండ పట్టణంలోని చాయా సోమేశ్వర ఆలయంలో జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి మృత్యుంజయ ఆయుష్య హోమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు. తెచ్చిన రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా తయారు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకువెళ్తూ దేశప్రజల అభిమానాన్ని చూరగొన్నారని వెల్లడించారు. సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. దేశ సర్వతోముఖాభివృద్ధికి మరింత కృషి చేసేలా దేవుడు శక్తి ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఃూష్ట్రాన్ని సాధించి, ఎంతో అభివృద్ధి చేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. తన పాలనతో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. తెలంగాణ తరహాలో దేశాభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు.

# సిఎం కెసిఆర్‌కు శుభాకాంక్షల వెల్లువ

మొదటి పేజీ తరువాయి..

శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నాలుగు కోట్ల రాష్ట్ర ప్రజల దశాబ్దాల కలను సాకారం చేసిన ఉద్యమకారుడు అని, అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే ఆదర్శంగా నిలిపిన పరిపాలనా దక్షుడు సీఎం కేసీఆర్ అని అన్నారు.



రాజ్యసభ సభ్యుడు సంతోశ్ కుమార్, మంత్రి పువ్వాడ అజయ్ సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు కూడా సీఎంకు విషెస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు సదా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మనసారా కోరుకుంటు న్నాను అనితెదేపా అధినేత చంద్రబాబు నాయుడు విషెస్ చెప్పారు. ముందు చూపు కలిగిన రాజకీయ పోరాటయోధుడు కేసీఆర్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అంటూ జనసేన అధినేత పవన్‌కల్యాణ్ విషెస్ చెప్పారు. గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని, మీ లక్ష్యసాధన, ప్రజాసేవకు ఆ భగవంతుడు మీకు అపరిమిత శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని నటుడు చిరంజీవి అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జన్మదిన శు భాకాంక్షలు. మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. చిరకాలం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఎంపీ విజయ సాయిరెడ్డి ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి బంగారు ఆభరణాలు సమర్పించారు. సీఎం కేసీఆర్ బర్త్‌డేను పురస్కరించు కొని మృత్యుంజయ హోమం నిర్వహించారు. అనంతరం అమీర్‌పేటలోని గురుద్వారలోప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సీఎం కేసీఆర్‌కు మంత్రి కేటీఆర్ జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. నా నాయకుడు.. నా తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని కేటీఆర్ అన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే అలవాటుగా మార్చుకున్నారని కొనియాడారు. దయతో నిండిన హృదయంతో అందరిని ముందుకు నడిపిస్తారని అన్నారు. సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సత్తా కేసీఆర్‌కు ఉందని తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. 'నా నాయకుడు.. నా తండ్రి.. అని' గర్వంగా పిలుచుకుంటానని మంత్రి కేటీఆర్ ఎమోషనల్ ట్వీట్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మంత్రి హరీశ్ రావు శు భాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ కల కేసీఆర్ వల్లే నెరవేరిందని, భావి తరాల బంగారు తెలంగాణ ఆయనవల్లే సాధ్యమవుతుందని అన్నారు.

మీ జన్మదినం తెలంగాణకు పండుగరోజు అని చెప్పారు. తెలంగాణ తల్లి రుణం తీర్చుకున్న ఈ ముద్దు బిడ్డ నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఐదు కోట్ల ప్రజానీకం ఆశీర్వదిస్తున్నదని తెలిపారు.

# మెడికల్ కాలేజీల్లో తెలంగాణకు అన్యాయం

మొదటి పేజీ తరువాయి..

అంతా డొల్ల అని హరీష్‌రావు ఎద్దేవా చేశారు. పేదల మేలుకు సంబంధించిన ఒక్క అంశం కూడా కేంద్ర బడ్జెట్‌లో లేదన్నారు. పైగా కార్పోరేట్‌లకు పన్నులు తగ్గించారని విమర్శించారు. రైతుల గురించిగానీ, మహిళల గురించిగానీ, వృత్తుల గురించిగానీ, పేదల గురించిగానీ బడ్జెట్‌లో ప్రస్తావన లేదని, పేదలకు కోతలు పెట్టినారే తప్ప మేలు చేయలేదని మండిపడ్డారు. డీడీ డైలాగ్ పేరుతో గురువారం హైదరాబాద్‌లో దూరదర్శన్ నిర్వహించిన ప్రోగ్రామ్‌లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ గురించి పూర్తిగా అబద్దాలు మాట్లాడి బురదజల్లే ప్రయత్నం చేశారని మంత్రి విమర్శించారు.

అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడింది నూటికి నూరుపాళ్లు నిజమని, ఆయన ప్రతి మాట ఆధారాలతో, లెక్కలతో మాట్లాడారని వెల్లడించారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంపై ప్రేమ ఉంటే కేంద్రం మెడికల్ కాలేజీలు కేటాయించాలని మంత్రి కోరారు. అదేవిధంగా రాష్ట్రానికి రావాల్సిన రూ.1.25 లక్షల కోట్ల నిధులు విడుదల చేయాలన్నారు. విభజన చట్టం ప్రకారం సంక్రమించిన అన్ని హక్కులను కేంద్రం గౌరవించాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు రావాల్సిన నిధులను ఇవ్వకుండా కేంద్రం ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. కేంద్రప్రభుత్వ పెద్దలు ఫైనాన్స్ కమిషన్ నిర్ణయాలను తుంగలో తొక్కి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. జీఎస్టీ నిధులను తెలంగాణకు ఇచ్చి ఏపీకి ఎందుకివ్వరని ప్రశ్నించారు. ఆర్టికల్ 293కి లోబడి తెలంగాణ రాష్ట్రం అప్పులు తీసుకుందని, తీసుకున్న నిధులతో ప్రాజెక్టు నిర్మాణాలను, అభివృద్ధి పనులను చేపట్టామని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు తెచ్చి అభివృద్ధి చేయకపోగా మిత్తీలు కడుతోందని విమర్శించారు. రాష్ట్రంలోనూ అప్పులు పెరగడానికి కేంద్రమే కారణమని ఆరోపించారు.

## సమాధానం పంపిన ప్రధాని మోడీ

మొదటి పేజీ తరువాయి..

చదువుతున్న ఆరుష్ శ్రీవత్స సంతాపం వ్యక్తం చేస్తూ ప్రధాని మోడీకి లేఖ రాశాడు. హీరాబెన్ మరణించారన్న వార్తను టీవీలో చూసి తాను చాలా బాధపడ్డానని చెప్పాడు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ మోడీకి లెటర్ రాశాడు. ఈ లేఖను చూసిన ప్రధాని మోడీ జనవరి 25న ఆ చిన్నారికి రిప్లై ఇచ్చారు. తన తల్లి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసినందుకు కృతజ్ఞతల తెలుపుతున్నానని అన్నారు.

ఇలాంటివి చూసినప్పుడు తనకు ఇంకా ధైర్యం పెరుగుతుందని చెప్పారు. చిన్న పిల్లవాడి లెటర్ పై మోడీ స్పందించడం గొప్ప విషయమని నెటిజన్లు కామెంట్ పెడుతున్నారు. మోడీ ప్రతిస్పందనను ప్రశంసిస్తున్నారు. ఖుష్బూ సుందర్ ట్విట్టర్‌లో చేసిన ఈ పోస్టుకు ఒక మిలియన్ కంటే ఎక్కువ వ్యూస్ వచ్చాయి.

### ఒక్క ప్రెస్ మీట్ రాష్ట్ర రాజకీయ యవనికపై

# ప్రకంపనలు సృష్టిస్తోంది...

**- బి.ఆర్.ఎస్. విద్యార్థి నాయకుడు ముఖేష్ ఖన్నా బోగోజీ**

జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజా మంటలు): ఇటీవల జరిగిన ఒక సమావేశంలో బి.ఆర్.ఎస్. పార్టీ విద్యార్థి నాయకుడు ముఖేష్ ఖన్నా బోగోజీ బి.సి లకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని మరొక్క సారి గుర్తు చేయడం ప్రాంతీయంగా అలాగే రాష్ట్ర



స్థాయిలో ఒక చర్చకు తెరదేసింది.

అలాగే తను కీలక అంశాలపై మాట్లాడుతూ....

దేశ జనాభాలో 50% పై చిలుకుగా ఉన్న కేవలం 27శాతం గానే రిజర్వేషన్ లు కలిగిన బి.సి.ల పరిస్థితి న ఘర్ కా న ఘాట్ కా అన్న చందంగా మార్చడంలో ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం తనదైన రాక్షసానందం పొందడం భారతీయ పౌరుడిగా చాలా ఇబ్బందికరంగా ఉంది అని బి.ఆర్.ఎస్. విద్యార్థి నాయకుడు ముఖేష్ ఖన్నా బోగోజీ అన్నారు. అలాగే గతంలో కేంద్రం బి.సి కుల గణన గురించి హామీ ఇచ్చినప్పటికిని చాలా నిర్లక్ష్యంగా ఎటువంటి పురోగతి లేకుండా నాన్చుడు వైఖరి గా ఉండడము బి.సి వర్గాలలో ఎంతో అసహనం పెరిగిపోతోంది అని దుయ్యబట్టారు. ఇప్పటికీ 90 ఏళ్ల నాటి డేటా ఆధారంగానే కొన సాగుతున్న రిజర్వేషన్లు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు నష్టపోతున్నాయి. దేశంలో 1931లో చేసిన జనాభా లెక్కలే సంపూర్ణంగా కులగణనలతో చేసిన సమగ్ర లెక్కలుగా ఉన్నాయి. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరగాలని అనేక కమిషన్లు చెప్పినప్పటికీ జనాభా కులగణన సమగ్రంగా లేదని చెప్పి కోర్టులో నిలబడలేదు. భారతదేశానికి సంబంధించి 1950లో 44 సిఫార్సులతో రిజర్వేషన్లను అమలు చేయాలని వచ్చిన గొప్ప కమిషన్ మండల్ కమిషన్. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి బీసీలకు 44 శాతం రిజర్వేషన్ ఉండాలని మురళీధర్ రావు కమిషన్ తెలియజేసింది. కానీ అప్పుడు మండల్? కమిషన్ ప్రతిపాదించిన 44 సిఫారసులు అమలు చేయడానికి అప్పటి ప్రధాన మంత్రి ప్రయత్నిస్తే కొందరు కుసంస్కారులు కోర్టులను ఆశ్రయించారు.

దాంతో సమగ్రమైన కులగణన లేదు కాబట్టి రిజర్వేషన్లు నిలబడలేవు అని సుప్రీంకోర్టు తీర్పు కూడా ఇవ్వడం.

కేంద్ర ప్రభుత్వం ఈ బి.సి. కుల గణన కు సంబంధించి ఎప్పుడు అభ్యర్థించిన దాట వేయడం చాలా దురదృష్టకరం.

కుల గణనతో లాభాలేంటి అనే విషయాన్ని మరొక్క మారి ఆలోచిస్తే.. వెనుకబడిన మెజార్టీ ప్రజలకు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయవచ్చు. జనాభాకు అనుగుణంగా విద్య, ఉద్యోగ, సామాజిక రంగాల్లో వెనుకబడిన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లభిస్తుంది. ఇప్పటివరకు రిజర్వేషన్ ఫలాలు అందుకోలేని ఎన్నో వందల కులాలను వెలుగులోకి తీసుకు రావచ్చు. దీంతో పేదలు, వెనుకబడిన వర్గాల వారికి స్వాంతన చేకూరు తుంది. సంక్షేమం పేరిట ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతి పైసాకు లెక్క తేలి, పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుంది. పార్టీలకతీతంగా ఇటీవల పలు రాజకీయ పార్టీల పెద్దలు కూడా కులగణన తాలూకా డిమాండ్ బాహాటంగా చేస్తున్నారు. దయచేసి ఇప్పటికైనా కేంద్ర బిజెపి పార్టీ ప్రాంతీయ నేతలు రాజకీయాలకు అతీతంగా ఆలోచించి వాళ్ళ పెద్దలకు వివరించి బి.సి జన గణన ద్వారా పేదలు, వెనుకబడిన వర్గాల వారికి న్యాయం చేకూర్చాలని సూచించారు.

# బిబిసి ఆదాయంపై లెక్కల్లో అవకతవకలు

మొదటి పేజీ తరువాయి..

పరికరాలతో పాటు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నామని ఐటీ శాఖ అధికారులు వెల్లడిం చారు. పన్ను ఎగవేత ఆరోపణలపై ఐటీ అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. 4 రోజుల పాటు సోదాలు నిర్వహించడానికి ఐటీ అధికారులు ముందే అనుమతి తెచ్చుకున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి సిబ్బంది నుంచి సమాచారాన్ని రాబట్టారు. బీబీసీ కంపెనీ నిర్మాణం, ఇతర వివరాలు అడిగి తెలుసుకు న్నారు. సిబ్బంది ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల నుంచి డేటాను డౌన్‌లోడ్ చేసుకున్నారు. బీబీసీ యాజమాన్యం సిబ్బందిని మళ్లీ చెప్పే వరకు ఇంటి నుంచి పని చేయాలని ఆదేశించింది. పది మంది ఉద్యోగులు మాత్రం రెండు రాత్రులు ఆఫీసులోనే ఉండి బీబీసీ భారతీయ విభాగం కార్యకలాపాలను పర్యవేక్షించారు. భారతదేశం నుంచి సొమ్మును విదేశాలకు తరలించడం, భారతదేశంలోని బీబీసీ అనుబంధ సంస్థల మధ్య ఇష్టం వచ్చినట్లు లావాదేవీలు చేయడం ఐటీ శాఖ అధికారులు చెబుతున్నారు. బీబీసీ అనుబంధ సంస్థల ఇంటర్నేషనల్ ట్యాక్సేషన్, ట్రాన్స్‌ఫర్ ప్రైసింగ్‌కు సంబంధించిన అంశాలపై దర్యాప్తు చేసేందుకు సోదాలు నిర్వహించినట్టు అధికారులు పేర్కొన్నారు. 2012 నుంచి అకౌంట్ల వివరాలను పరిశీలిస్తున్నట్టు తెలిసింది. అధికారులకు సహకరిస్తున్నామని, వార్తా ప్రసారాలకు సంబంధించి తమ కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని బీబీసీ ట్విటర్‌లో పేర్కొంది. 2002లో గుజరాత్ అల్లర్లు జరిగినపుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీని కేంద్రంగా చేసుకుని ఇటీవల బీబీసీ విడుదల చేసిన రెండు విభాగాల డాక్యుమెంటరీ రాజకీయ దుమారం సృష్టించింది.

# సుప్రీంకోర్టులో ఊరట

మొదటి పేజీ తరువాయి..

జారీ చేసింది. గతంలో ఎన్ జీటీ విధించిన 500 కోట్ల జరిమానాపై స్టే విధించింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌పై శుక్రవారం ఉదయం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది.

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌పై ఎన్జీటీ విధించిన రూ.500 కోట్ల జరి మానాపై సుప్రీం స్టే విధించింది. ఎన్జీటీ జరిమానా విధిస్తూ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. ప్రభుత్వం

దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజక్టులో పర్యావరణ అనుమతులు ఉన్న 7.15 టీఎంసీల వరకు పని కొనసాగించుకునేందుకు మాత్రమే ఉన్నతన్యాయస్థానం అనుమతించింది. కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించుకుకోవాలని స్పష్టం చేసింది. తాగునీటి ఎద్దడిని ఎదుర్కోవద్దని, ప్రజలు ఇబ్బందులకు గురికాకూడ దన్న ఉద్దేశ్యంతోనే ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈ కేసులో మెరిట్స్ ఆధారంగానే తగిన నిర్ణయాలు ఉంటాయని ధర్మాసనం పేర్కొంది. ఈ ప్రాజక్టు నిర్మాణంలో పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించారని జాతీయ హరిత ట్రైబ్యునల్ విధించిన రూ.500 కోట్ల జరిమానాపై సుప్రీం స్టే విధించింది. ఈ కేసుకు సంబంధించి ప్రతివాదులందరికి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో ప్రతివాదులు అంతా... కౌంటర్ అఫిడవిట్‌లు దాఖలు చేయాలని, ఆ తర్వాత ఆరు వారాల్లో వాటికి సమాధానంగా రిజాయిండర్‌లు దాఖలు చేయాలని పిటిషనర్‌ను ఆదేశించింది. తదుపరి విచారణను ఆగష్టులో చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు పేర్కొంది.

### అబద్దాలు చెప్పడంలోనూ

# కేంద్రమంత్రులు విఫలం

మొదటి పేజీ తరువాయి..

కేంద్ర మంత్రులు ఒకరికి మించి ఒకరు అబద్దాలు మాట్లాడారని, పైగా ఒకే అబద్దాన్ని ముగ్గురూ ఒక్కోలా చెప్పారని మండిపడ్డారు. 'మోదీజీ.. కనీసం మీ మంత్రులందరికి ఒక అబద్దాన్ని ఒకేలా చెప్పేలా ట్రెయినింగ్ ఇవ్వండి' అంటూ వ్యంగ్యంగా కేటీఆర్ ట్వీట్ చేశారు. కేంద్ర మంత్రలు పచ్చి అబద్దాలు మాట్లాడటం దారుణమని, ముగ్గురు కేంద్ర మంత్రులు పరస్పర విరుద్ధ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. తెలంగాణకు 9 మెడికల్ కాలేజీలు మంజూరైనట్టు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెబుతున్నారని, మరో మంత్రి మన్సుక్ మాండవీయ మెడికల్ కాలేజీల కోసం తెలంగాణ నుంచి ఒక్క ప్రతిపాదన కూడా రాలేదంటున్నారని, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రం కేవలం రెండు ప్రతిపాదనలే వచ్చాయని మాట్లాడుతున్నారని.. ఇలా ఒకరికొకరు పొంతన లేకుండా అబద్ధపు వ్యాఖ్యలు చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అందుకే కేంద్ర మంత్రులు అందరూ ఒక అబద్దాన్ని ఒకేలా చెప్పేందుకు ట్రెయినింగ్ ఇవ్వాలని మంత్రి కేటీఆర్ సూచించారు. అదేవిధంగా తెలంగాణలో ఉనికిలో లేని 9 మెడికల్ కాలేజీలు ఉన్నట్టుగా క్రియేట్ చేసిన కిషన్‌రెడ్డిపై కేటీఆర్ మరిన్ని వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. అబద్దాలు చెప్పిన ముగ్గురు కేంద్రమంత్రుల్లో కిషన్‌రెడ్డి అపర మేథావి అని వ్యాఖ్యానించారు. అంతేగాక హైదారాబాద్‌లో గ్లోబల్ మెడికల్ సెంటర్ ఏర్పాటు గురించి కిషన్‌రెడ్డి చేసిన ప్రకటన ఒట్టి బూటకమని విమర్శించారు.

### ఎమ్మెల్యేలకు ఎరకేసులో

# చుక్కెదురు..!

మొదటి పేజీ తరువాయి..

ఇవ్వడానికి సుముఖత చూపలేదు. కనీసం విచారణ పూర్తయ్యేంతవరకూ ఎవరినీ అరెస్ట్ చేయవద్దని సీబీఐ కు ఆదేశాలు ఇవ్వాలన్న తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనపై కూడా సుప్రీం కోర్టు స్పందించలేదు. సీబీఐను తాము కంట్రోల్ చేయలేమని జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంటూ తదుపరి విచారణ ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. ఫాం హౌస్ కేసు విచారణ వాయిదా పడింది. తెలంగాణ ప్రభుత్వ తరఫు న్యాయవాది వాదనలు వినిపించేందుకు మరికొంత సమయం కావాలని కోరడంతో సుప్రీంకోర్టు విచారణను 27వ తేదీకి వాయిదా వేసింది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసును సీబీఐకి అప్పగిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంను ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడా ధర్మాసనం విచారణ జరిపింది. తెలంగాణ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన అడ్వొకేట్ దుష్యంత్ దవే.. ఈ కేసులో నిందితులపై సీరియస్ ఆరోపణలు ఉన్నాయని అయినా సిట్



దర్యాప్తు పక్కనపెట్టారని ధర్మాసనానికి విన్నవించారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందన్న ఆయన.. సీబీఐ, ఈడీలు కూడా రోజు లీకులిస్తున్నా యని కోర్టుకు చెప్పారు. కేసులో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి వ్యతి రేకంగా ఆధారాలున్నాయని, అలాంటప్పుడు సీబీఐ వద్దకు ఎలా వెళ్తామని దవే ప్రశ్నించారు. గురువారం రాత్రి 9 గంటలకు కేసు లిస్ట్ అయినందున వాదనలకు మరింత సమయం కావాలని న్యాయస్థానాన్ని కోరారు. మరోవైపు కేసులో కీలక ఆధారాలు లీక్ చేశారన్న విషయాన్ని ప్రతివాదుల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన జస్టిస్ గవాయ్.. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఆధారాలను మీడియాకే కాదు.. జడ్జీలకు పంపారని అన్నారు. ఇరు పక్షాల వాదనల అనంతరం కేసు విచారణను ఈ నెల 27కు వాయిదా వేశారు.



జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం మాదారం గ్రామంలో కత్తుల వెంకటయ్య అనారోగ్యంతో మరణించగా ఆ గ్రామ పెద్దలు అంత్యక్రియలకు సహాయం చేయమని కోరగానే మానవత్వంతో దహన క్రియలకు కర్ర అందించిన శాగ ప్రకాశ్ సుజనా ఫౌండేషన్ చైర్మన్ శాగ దేవరాజ్. పౌండేషన్ తరుపున 87వ అంత్యక్రియలకు సహాయం.

## ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు

### తరిగొప్పులలో అన్నదానం

**తరిగొప్పుల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశానుసారం మండలంలోని



బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజల ఆశీస్సులతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్జుల మధుసూదన్ రెడ్డి, దామెర ప్రభుదాస్, చెన్నూరి సంజీవులు, భూక్య జుములాల్ నాయక్, ముక్కెర బుచ్చిరాజు, అమీర్ శెట్టి వీరేందర్, అంకం రాజారాం, రాజేశ్వర్, జొన్న గొని సుదర్శన్ గౌడ్, కుర్ర మల్లయ్య, తాళ్ల పెల్లి, చిలువేరు లింగం, తిరుపతి, మైపాల్, మల్యాల సుధీర్, ఖాతా విజయ్, అంకం శ్రీనివాస్, ఎడ్ల బాబు, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్కు అందచేసిన టీజిబి రీజినల్ మేనేజర్ లక్ష్మణ రావు

**అక్కన్నపేట్ 17 ఫిబ్రవరి (ప్రజామంటలు):** అక్కన్నపేట్ మండలం కుందనవనిపల్లి గ్రామానికి చెందిన ఏలేటి రమ భర్త రాఘవరెడ్డి ప్రమాదవశాత్తు బావిలో పడి



చనిపోగా అకౌంట్ ద్వారా ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ 1000 రూపాయలు చెల్లిందం జరిగింది. ఇన్సూరెన్స్ వారు క్లెమ్ సెటిల్మెంట్ కింద 20,00,000 రూపాయలు మంజూరు చేయడం జరిగింది. శుక్రవారం క్లెయిమ్ చెక్కును కుందనవానిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో జిబి రీజినల్ మేనేజర్ లక్ష్మణ రావు వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింనది ఈ సందర్భంగా మహిళా సంఘాలకు 2 కోట్లు ఋణాలు మంజురు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుందానని పల్లి సర్పంచ్ దినేష్ రెడ్డి ఎంపీటీసీ ప్రమీల, టీజిబి బ్యాంక్ మేనేజర్ ఎండీ బాబా వహెబ్, ఏపిఎం శ్రీను, సీసి శివ, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేసిఆర్ జన్మదిన వేడుకలు

**మెట్ పల్లి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** మెట్ పల్లి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన పురస్కరించుకొని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ రాణవేణి సుజాత సత్య నారాయణ అధ్యక్షతన కేక్ కట్ చేసి ఘనంగా ఆయన జన్మదిన కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయిన్ పల్లి చంద్రశేఖర రావు, ఎంపీపీ మారు సాయిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తీగల లింగారెడ్డి, కౌన్సిలర్స్ ఒజ్జల బుచ్చిరెడ్డి, లంక గంగాధర్, బంగారు కల కిషోర్, అంగడి పురుషోత్తం, ఎనగందుల శ్రీనివాస్ గౌడ్, కొమిరెడ్డి శ్రీనివాస్, బర్ల రమేష్, పూధరి సుధాకర్ గౌడ్, ఆకుల ప్రవీణ్, భరత్, గడ్డం రాంరెడ్డి, తిరుపతిరెడ్డి, చర్లపల్లి ఆనంద్ గౌడ్, జాజాల రాజగోపాల్, ఓజల శ్రీనివాస్ హాలీం, జావిద్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఈనెల 18 న జనగామలో భాగ్యోదయం భాగ్యరెడ్డి వర్మ పాఠం బహిరంగ బోధన

**జనగామ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** ఈనెల 18 తేదీన జనగామలో భాగ్యోదయం భాగ్యరెడ్డి వర్మ పాఠం బహిరంగ బోధన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు స్వేచ్ఛ జెఏసి జిల్లా ఇంచార్జి సాంబరాజు యాదగిరి జనగామలో శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం ఉదయం 10-30 గంటలకు జనగామ జిల్లా కేంద్రంలోని చౌరస్తా లోగల అంబేద్కర్ విగ్రహం ముందు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలో జ్యోతిబాపూలే, అంబేద్కర్ ల భావజాలంతో ప్రభావితమై మూఢనమ్మకాలకు, దురాచారాలకు వ్యతిరేకంగా బహుజనుల



చైతన్యం చేసిన దళిత మేధావి, సామాజిక సంస్కర్త, పోరాటయోధుడు భాగ్యరెడ్డి వర్మ పాఠాన్ని బోధిస్తూ అందులోని మూఢనమ్మకాలను, దురాచారాలైన జోగిని దేవదాసి బసివిని వంటి దుర్మార్గాలను, పూలే అంబేద్కర్ భావజాలాన్ని వివరించినందుకు నిజాంబాద్ జిల్లా కోటగిరిలో దళిత టీచర్ మల్లికార్జున్ పై మతోన్మాదులు దాడి చేయడం, అనేక మంది టీచర్లను బెదిరించడం చేస్తున్నారని తెలిపారు. ఒక దళిత నాయకుడు గురించి 70 ఏళ్ల స్వతంత్ర భారతం తర్వాత నేడు పాఠ్యప్రణాళికలోకి వస్తే మతోన్మాదులు, మను ఉన్మాదులు జీర్ణించుకోలేక పోతున్నారని, భాగ్యరెడ్డి వర్మ గురించి, ఆయన సామాజిక కృషి గురించి నేటి తరానికి కేవలం పదో తరగతి పిల్లలకే కాకుండా ప్రతి ఒక్కరికి తెలియాల్సిన అవసరం ఉందని గుర్తించిన స్వేచ్ఛ జెఏసి రాష్ట్రవ్యాప్తంగా భాగ్యరెడ్డి వర్మ పాఠం బహిరంగ బోధన భాగ్యోదయం పేరుతో నిర్వహిస్తున్నదని వివరించారు. జనగామ స్వేచ్ఛ జాక్ అధ్వర్యంలో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల, హక్కుల సంఘాల, నాస్తిక, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, కమ్యూనిస్టులు. అంబేద్కరిస్టులు, హక్కుల సంఘాల నేతలు, ప్రజాసంఘాల నాయకులు. హేతువాద మానవ వాద సంఘాలు,నాస్తిక సంఘాల నేతలు ఎస్ సి.ఎస్టీ సంఘాల నేతలు. బహుజన కుల సంఘాల ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని జనగామ జిల్లా కన్వీనర్ గుమ్మడిరాజుల సాంబయ్య, ఇంచార్జితో కలిసి విడుదల చేసిన ప్రకటనలో సాంబరాజు యాదగిరి విజ్ఞప్తి చేశారు.

## దళిత బంధు ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేస్తున్న ఎమ్మెల్యే అనుచరులు

**వేలేరు ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కల్వకుంట్ల కుటుంబం అవినీతిలో కూరుకుపోయిందని మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయరామరావు అన్నారు. శుక్రవారం వేలేరు మండలంలోని శాలపల్లి గ్రామంలో ప్రజా గోస - బీజేపీ భరోసా శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ చేతిలో నలిగిపోతుందని మండిపడ్డారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు. నియోజకవర్గంలో దళితబంధు అర్హులుగా ఎంపిక చేయిస్తామంటూ స్థానిక ఎమ్మెల్యే అనుచరులు ఇష్టారాజ్యం గా లక్షలాది రూపాయల వసూలు చేస్తున్నారని అన్నారు. శాలపల్లి గ్రామానికి ఒక్క డబుల్ బెడ్ రూం కూడా రాలేదు అని విమర్శించారు. గ్రామంలో చాలా మందికి ఆసరా పింఛన్లు రావడం లేదని అన్నారు. అనంతరం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాట్రేవుల రాజు, అసెంబ్లీ కో కన్వీనర్ గురిజాల వీరన్న, మండల ప్రధాన కార్యదర్శి ముద్దసాని వీరన్న, బీసీ మోర్చా మండల అధ్యక్షుడు కీర్తి



సురేష్, దళిత మోర్చ మండల అధ్యక్షులు వెంకటస్వామి, బీజేవైఎం మండల అధ్యక్షుడు మాలోతు రాజు, మారుపాక వెంకటేష్, బూత్ అధ్యక్షులు మండల రవి, అందె యాదగిరి, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ఆదరించాలి

- కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి

**జనగామ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** సమాజంలోని దివ్యాంగులను అక్కున చేర్చుకుని ఆదరించాలని కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి అన్నారు. శుక్రవారం జనగామ భవిత సెంటర్ లోని దివ్యాంగుల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి సి.ఎం. కె.సి.ఆర్. జన్మదినం సందర్భంగా కేక్ ను కట్ చేసి పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ దివ్యాంగులు ప్రత్యేకమైన పిల్లలని అన్నారు. ఈ పిల్లలతో వేరే పిల్లలు ఆడుకోవడం గాని కలిసి ఉండటం వల్ల ఎలాంటి జబ్బులు రావని, వీరి కుటుంబ సభ్యులను వివక్షతో చూడవద్దని కోరారు.దివ్యాంగుల విద్యాబోధన కోసం ప్రత్యేకమైన పాఠ్యాంశాలు ఆసక్తికరంగా ఉండే విధంగా కొత్తదనంతో విన్నూత్నంగా రూపొందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పోషకాహారం,వైద్యం,బట్టల కోరకు ప్రభుత్వం నెలసరి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. తల్లిదండ్రులు ఇలాంటి పిల్లల పట్ల భారమని భావించకుండా దేవుడు ఇచ్చిన బహుమానంగా తలంచాలని, ఈ పిల్లలు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా కేసీఆర్ కు బిక్షపతి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన కృషిని ఎవరు మర్చిపోలేమన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఇ.డి. కోఆర్డినేటర్ నరసింహారావు, ఎం.ఇ.ఓ. భగవాన్, స్కూల్ టీచర్ భవిత, ఐ ఇ ఆర్ పి రోహిణి పాల్గొన్నారు.

## ఆవునూరికి "నరెడ్ల" స్ఫూర్తి పురస్కారం

**హుజురాబాద్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** వినియోగదారుల మండలి, లోక్ సత్తా, ఫిల్మ్ సొసైటీ లాంటి ఉద్యమ సంస్థల ద్వారా అవినీతికి వ్యతిరేకంగా అనేక చట్టబద్ధ పోరాటాలు చేసి, సామాజిక ఉద్యమకారునిగా తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమందికి ప్రేరణగా నిలిచి, స్వచ్ఛంద సేవకు అర్థం, పరమార్థం కలిగించిన రచయిత, జర్నలిస్ట్ నరెడ్ల శ్రీనివాస్ స్మారకంగా స్ఫూర్తి పురస్కారాన్ని ఏర్పాటు చేసినట్టుగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్ఫూర్తి అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పందిళ్ళ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. నరెడ్ల శ్రీనివాస్ రెండవ వర్ధంతి సందర్భంగా తమ సంస్థ ఏర్పాటు చేసిన ఈ స్ఫూర్తి మొదటి పురస్కారం కోసం కరీంనగర్ జిల్లా



హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, రచయిత, సామాజిక ఉద్యమకారుడు ఆవునూరి సమ్మయ్య ను ఎంపిక చేసినట్టుగా ఆయన తెలిపారు. గత ఐదు దశాబ్దాలుగా నరెడ్ల శ్రీనివాస్, ఆవునూరి సమ్మయ్య లు సాహిత్యోద్యమాల్లోనూ, సామాజికోద్యమాల్లోనూ క్రియాశీల పాత్రను నిర్వహించి దోపిడీకి,అణచివేతకు,వివక్షకు గురౌతున్న ప్రజల పక్షాన నిలిచారని శంకర్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 19 న మధ్యాహ్నం 3 గంటలకు హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగే ఒక సమావేశంలో నరెడ్ల శ్రీనివాస్ స్మారక స్ఫూర్తి పురస్కారాన్ని ఆవునూరి సమ్మయ్య కు అందించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

## రేగుంటలో కంటి వెలుగు ప్రారంభించిన ఎంపిపి

**మల్లాపూర్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** రేగుంటలో కంటి వెలుగు ప్రారంభించిన ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆది రెడ్డి, గ్రామసర్పంచ్ కుందేళ్ల నర్సయ్య ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 68 వ జన్మదినం పురస్కరించుకుని కంటి వేలుగు శిభిరం వద్ద కేసీఆర్. కేవిఎస్ఆర్ అక్షరాలతో కేక్ తయారు చేయించి.కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు వచ్చిన వారికి కంటి పరిక్షలు నిర్వహించి తగిన అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సయ్య, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, బిఎర్ఎస్ మండల ఉపాధ్యాక్షులు తిరుపతి రెడ్డి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి సాయిరాం, మాజీ ఎంపిటిసి రాములు, విఎస్-ఎస్ చైర్మన్ రాజన్న, కంటి వెలుగు క్యాంపు వైద్యాధికారి రాహుల్ శర్మ, పంచాయతీ కార్యదర్శి విజయ్. %ఎ౩% సెల్ అధ్యక్షుడు నరహరి, సుపర్ వైజర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది, డాట ఆపరేటర్



శివకుమార్ శివకుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది బిఎర్ఎస్ నాయకులు గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిల్పూర్‌లో ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు

**చిల్పూర్ పిబ్రవరి 17 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి కెసిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో జనగామ



జిల్లా పరిషత్ చైర్మన్ %డ% బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి, జనగాం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏడేల్లి కృష్ణారెడ్డి పాల్గొని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిన్నపెండ్యాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ప్రజా ప్రతినిధులు మరియు పార్టీ శ్రేణులతో పాల్గొన్నీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల ఎంపిటిసిలు సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మహాదేవపూర్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా మహాదేవపూర్ లోని కలియుగ దైవమైన మదరగిరి వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో బీ ఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ప్రభుత్వ సామాజిక హాస్పటల్ లోని రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు జన్మదినం



సందర్భంగా కేక్ కట్ చేసి అభినందనలతో శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీపతి బాపు, సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ మమత, ఎంపీపీ బి. రాణి బాయ్, మండల యూత్ ప్రెసిడెంట్ అలీమ్ ఖాన్, టౌన్ ప్రెసిడెంట్ కూర తోట రాకేష్, శీలం లక్ష్మీనారాయణ, మెరుగు లక్ష్మణ్, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్భర పరిస్థితిలో మహాదేవపూర్ ఆర్టిసి బస్టాండ్

**మహాదేవపూర్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ దుర్భర స్థితిలో ఉంది. ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల సౌకర్యాలకు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని అంటారు కానీ మహాదేవపూర్ బస్టాండ్ చాలా దుర్భర స్థితిలో ఉంది శనివారం శివరాత్రి కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. హన్మకొండ వరంగల్ కరీంనగర్ చుట్టుపక్కల మండలాల నుండి భక్తులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయడం జరుగుతుంది. భక్తుల సౌకర్యాల కోసం ఆర్టీసీ అధికారులు







ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు నాయకులు ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదు అనడానికి మహాదేవపూర్ బస్టాండ్ నిదర్శనం ప్రయాణికులు త్రాగడానికి నీళ్లు లేకపోవడం మూత్ర విసర్జన చేయడానికి టాయిలెట్స్ లేకపోవడం ఉన్న రూములకు తాళాలు వేయడం తో ప్రయాణికులు ముఖ్యంగా స్త్రీలు చాలా ఇబ్బందులు పడుతున్నారు ప్రయాణికులు మాట్లాడుతూ.... ఆర్టీసీ అధికారులు బస్సులలో ప్రయాణం చేయండి అని అంటారు కానీ బస్ చార్జీలు పెంచడంలో చూపించిన శ్రద్ధ ప్రయాణికుల సౌకర్యాల కోసం చూపించడంలేదు అని ప్రయాణికులు అంటున్నారు.



జనగామ పురపాలక సంఘం ఔట్ సోర్సింగ్ కార్మికులకు బట్టల పంపిణీలో పాల్గొన్న చైర్ పర్సన్ పోకల జమున, వైస్ చైర్ పర్సన్ మేకల రాంప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రజిత, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్యాలయ అధికారులు.

# కొత్త పార్టీలకు స్థానం ఉంటుందా..!?

ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు దూకుడు పెంచుతున్నాయి. ఏపిలో తెలుగుదేశం పార్టీ నిత్యం కార్యక్రమాలతో ప్రజల్లో ఉంటోంది. లోకేశ్ పాదయాత్రలు, చంద్రబాబు..ఇదే ఖర్మ రాష్ట్రానికి అంటూ ముందుకు పోతున్నారు. అధికార వైసిపి కూడా 175 స్థానాలు అంటూ గడపగడపకు అంటూ సాగుతోంది. బిజెపి, జనసేన తమ రాజకీయాలను కొంచెం గట్టిగానే చేపట్టాయి. కాంగ్రెస్ మాత్రం పెద్దగా ప్రభావితం చేయలేకపోతోంది. అధికారం మళ్లీ తమదే అన్న ధీమాలో సిఎం జగన్ ఉన్నారు. ఇంచుమించుగా తెలంగాణలో పరిస్థితి అలాగే ఉంది. అయితే ఇక్కడ కొత్ పార్టీలు జెండాలు భుజాన వేసుకుని పరుగెత్తుతున్నాయి.. ఏపిలో వైసిపి, టిడిపిల మధ్యనే ప్రధాన పోటీ ఉంటుంది. తెలంగాణలో మాత్రం కెసిఆర్ బిఆర్ఎస్‌ను పలు పార్టీలు ఢీకొనబోతున్నాయి. అన్ని పార్టీలకు ఇప్పుడు అధికారం ముఖ్యం..ప్రజాస్వామ్యంలో అధికారమే లక్ష్యంగా కొత్త పార్టీల పుట్టుకను ఉదారణగా తీసుకోవాలి. నిజానికి ఇన్ని పార్టీలు ఎందుకు వస్తున్నాయన్నది ఆలోచించాలి. ఈ పార్టీలన్నిటికి తెలంగాణ ప్రజలపై ఏమాత్రం ప్రేమ ఉందో తెలియంది కాదు. అందరికీ అధికారమే కావాలి. వచ్చింది మొదలు దోపిడీ లక్ష్యంగా పాలన చేస్తున్నాయి. వీటి చరిత్ర తెలిసీ మళ్లీ ప్రజలు చేతులు కాల్చుకోవడం అవసరమా అన్నది ముఖ్యం. ప్రజాస్వామ్యంలో పాలన అంతా ప్రజలకు అందుబాటులో ఉండాలి. రేపటి ఎన్నికల్లో అదే ముఖ్యం.

అంతా అన్యాయమేదో జరిగి పోతోందన్న భావనతో తమ అస్త్రాలకు పదను పెట్టి.. జగన్,కెసిఆర్ లక్ష్యంగా విమర్శ లకు తెగిస్తున్నారు. కెసిఆర్ కుటుంబ పాలన అన్న ఒకేఒక విమర్శలతో ముందుకు సాగుతున్నారు. అరచేతిలో వైకుంఠం చూపే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇదే క్రమంలో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీల సందడి మొదల య్యింది. తెలంగాణ ఏర్పడ్డ తరవాత అవి మెల్లగా బయటకు వస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బిజెపిలు ఉండగా ఏపికి చెందిన షర్మిల రాజన్న రాజ్యం అంటూ వైసిపి తెలంగాణ పార్టీని ప్రకటించి ప్రజల్లోకి వెళుతున్నారు. అలాగే ఐపిఎస్‌కు రాజీనామా చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా బిఎస్పీలో చేరి రాజకీయ ఎజెండాను ప్రకటించారు. ఎన్నికల నాటికి మరిన్ని రాజ కీయ పార్టీలు పుట్టుకు రావచ్చు. ఈ కోవలో ఇప్పటికే కోదండరామ్ పార్టీ కూడా ఉంది. పార్టీలన్నీ కులాలు, మతాలు, వర్గాల మీద ఆధారపడి ఉంటాయనడంలో సందేహం లేదు. అయితే ఇవన్నీ ఏ మేరకు న్యాయం చేస్తా యన్న దానికి కళ్లముందు అనేక దృష్టాంతాలు ఉన్నాయి. ఏపిలో జగన్ పాలన ఎలా ఉందో గమనించవచ్చు. దీనిని బట్టి షర్మిలను అంచనా వేయవచ్చు. బిజెపి కేంద్రంలోనూ అనేక ..రాష్ట్రాల్లోనూ అధికారంలో ఉంది. ఆ పార్టీ పెద్దగా ప్రజా జీవితాలను ప్రభావితం చేసింది లేదు. ఇకపోతే కాంగ్రెస్ తెలంగాణ ఏర్పడే నాటికి, కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉంది. కనుక కొత్తగా ఈ పార్టీల పనితీరును అంచనావేయాల్సిన పనిలేదు. బిఎస్పీ గతంలో యూపిలో పాలన చేసి మాయావతి ఎంతగా అధికార దుర్వినియోగానికి పాల్పడిందో తెలియంది కాదు. ప్రస్తుతం, తెలంగాణలో చాలా రాజకీయ పార్టీలు ఎప్పటి



నుంచో వేళ్లూనుకుని ఉన్నాయి. ఇప్పుడు కొన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తామంటూ కొత్త పార్టీలు పుట్టుకొస్తు న్నాయి. అయితే చాలా వరకూ కొత్త పార్టీలు ఇలా వచ్చి అలా కనుమరుగైపోతుంటాయి. మాజీ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్.. నిస్తేజంగా ఉన్న బీఎస్పీలో చేరడం ద్వారా అసాధారణంగా ఏమీ చేస్తారన్నది ప్రశ్న. ఉత్తరాదిలో బిఎస్పీ ప్రభావం క్రమంగా తగ్గుముఖం పట్టి మాయావతి ఏకాకి అయ్యారు. మారుతున్న రాజకీయ సమీకరణాల్లో డబ్బు ప్రభావం ఎక్కువగా ఉంది. రాజకీయ పార్టీలు నడపాలంటే డబ్బులు ముఖ్యం. ఈ కారణంగానే తెలంగాణ జెఏసి ఛైర్మన్‌గా ఉన్న ప్రొఫెసర్ కోదండరామ్ పార్టీ పెట్టినా ప్రజలకు దగ్గర కాలేకపోతున్నారు. కారణాలు ఏవైనా తెలంగాణలో ప్రస్తుతం ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలే టిఆర్ఎస్ ముందు పేలిపోతున్నాయి. పదవుల కోసం ప్రస్తుతం ఉన్న రాజకీయపార్టీల నుంచి ఆఫర్లు వచ్చినా వాటిని తీసుకోకుండా ప్రవీణ్ బిఎస్పీలో చేరడం ద్వారా బహుజనులను ఏకం చేయడం సాధ్యం కాదని తేల్చేశారు. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీల ఏర్పాటును చూస్తుంటే వారంతా బిఆర్ఎస్ బలహీనంగా ఉందని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. కానీ బలమైన పునాదులతో బిఆర్ఎస్ ఉందన్న విషయాన్ని మరవరాదు. తెలంగాణ రాజకీయాలు 1956 నుంచి 2014 వరకూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో ముడిపడి ఉన్నాయి. పెద్ద లీడర్లు, కులాల గ్రూపులు పెద్ద రాష్ట్రాలకు సరిపోతాయి. కొత్తగా ఏర్పాటైన తెలంగాణలో ఈ గ్రూపులు తమ వంతు పాత్ర పోషించాలని భావిస్తున్నాయి. అయితే చిన్న రాష్ట్రమైన తెలంగాణలో 119 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం తెలంగాణలో టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, తెలుగుదేశం, ఎంఐఎం, రెండు లెఫ్ట్ పార్టీలు ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా రెండు పార్టీలు వచ్చాయి. అందులో ఒకటి షర్మిల వైఎస్సార్ తెలంగాణ పార్టీ, ఇంకొకటి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేరిన బీఎస్పీ పార్టీ. షర్మిల పార్టీ ఏర్పాటు గురించి ఎప్పటి నుంచో వార్తలు రావడం, పార్టీ ప్రకటించడం, ప్రజల్లోకి వెళ్లడం జరిగింది. ఆర్థికంగా బాగా ఉన్న షర్మిల డబ్బులు ఖర్చు పెడతారన్న భావనా ఉంది. దీనికితోడు తండ్రి ఛరిష్మాను క్యాష్ చేసుకుని ముందుకు పోవాలన్న భావనతో రాజన్నరాజ్యం అంటూ పాదయాత్రలో ఊదరగొడుతున్నారు. దీంతో నష్టపోయేది కాంగ్రెస్ తప్ప టిఆర్ఎస్ కాదు. ఇక రాష్ట్రంలో బీఎస్పీ ఎప్పటి నుంచో ఉన్నా దాని ఉనికి చాలా పరిమితం. కొత్త పార్టీలు ఏర్పాటైనప్పుడు పెద్ద సామాజిక వర్గాలు, రాజకీయ పార్టీల పవర్‌పై ప్రభావం పడుతుంది. కొత్త రాజకీయ పార్టీ అప్పటి వరకూ ఉన్న పార్టీలు ప్రభావం చూపిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక తెలంగాణలో ముస్లిం ఓటు బ్యాంక్‌తో నడుస్తున్న ఓవైసీకి చెందిన ఎంఐఎం పార్టీ తెలంగాణలో గొప్ప హోదాను పొందుతోంది. కచ్చితంగా గెలిచే ఏడుగురు ఎమ్మెల్యేలతో తాను ఎంత ముఖ్యమో ఒవైసీ స్పష్టం చేస్తూనే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు తాను పునరుత్తేజం తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. పిసిసి చీఫ్‌గా రేవంత్ నియామకం తరవాత కాంగ్రెస్‌లో కొంత ఊపు వచ్చింది. అయినా రేవంత్ కాళ్లు గుంజేవారు పార్టీలో ఎక్కువగా ఉన్నారు. ఇటీవలి ఘటనలే ఇందుకు నిదర్శనం. ఈ క్రమంలో రానున్న ఎన్నికల నాటికి గతంలో ఉద్యమ సమయంలో ఉన్న కెసిఆర్‌లాగా అందరినీ దరిచేర్చుకునే ప్రయత్నాలు మొదలయ్యాయి. కేవలం కుటుంబ పాలన అన్న విమర్శలతోఈ పార్టీలన్నీ అధికారం చేజిక్కించుకోవాలన్న ఆశతో ఉన్నాయి. ఓటర్లలో గందరగోళం ఏర్పడటం వల్ల బీజేపీ కూడా కొత్త పార్టీలతో ప్రభావిత మవుతుంది. తెలంగాణలో 2023 నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. టీఆర్ఎస్‌లో అత్యంత అనుభవం కలిగిన మంచి లీడర్లు ఉన్నారు. ప్రజలకు ఎన్నో పథకాలు అమలు చేస్తున్న కారణంగానే కెసిఆర్ ప్రజలకు మధ్య పెద్దగా గ్యాప్ లేదు. కెసిఆర్‌పై ప్రజల్లో పెద్దగా వ్యతిరేకతా లేదు. అందువల్ల ఈ పార్టీలు పుట్టుకు వచ్చినా పెద్దగా ప్రభావం చూపకపోవచ్చన్నది ఖాయం.



## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## స్వర్గానికి దారి

మార్పు అనేది సహజంగా జరగవలసిన ఒక ప్రక్రియ. అయితే ఆ మార్పు భౌతికమైనదిగా కాకుండా మానసిక మైనది అయితేనే ప్రయోజనం. భౌతికంగా జరిగే మార్పుల వల్ల మనుషులలో ఎటువంటి పరివర్తనా జరగదు. మానసికమైన మార్పుల వల్లే మనుషుల్లో పరివర్తన అనేది కలుగుతుంది.

మనసులో కాంతి ఉంటే ఆ కాంతి ఆచరణలో కూడా ఉంటుంది. తమని తాము మార్చుకోవాలని ఆశించే వాళ్ళని ఆశ వెంటాడుతుంది. వాళ్లు హృదయ పరివర్తన గురించి ఆలోచించరు. పైపై మార్పులతోనే తృప్తి పడిపోతారు. మనిషి నిత్య చైతన్యంతో ఉండాలి. తను బాహ్యామైన



మార్పుల్ని కోరుకుంటున్నాడా..? అంతరంగికమైన పరివర్తనను కోరుకుంటున్నాడా..? అన్న స్పృహతో ఉండాలి. అప్పుడు అంతా సవ్యంగా ఉంటుంది. లేకుంటే అంతా అస్తవ్యస్తమే. అంతా అయోమయమే. ఈ విషయాన్ని ధృవీకరిస్తూ ఒక కథ ఉంది.

ఒక పట్టణంలో ఒకేసారి ఒక సన్యాసి , ఒక వేశ్య చనిపోయారు. ఆ సన్యాసి ఆశ్రమం చాలా పేరు పొందిన ఆశ్రమం. అతనికి ఆ చుట్టుప్రక్కలే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కూడా మంచి పేరుంది. దేశ విదేశాల నుండి కూడా భక్తులు వచ్చి ఆ సన్యాసిని దర్శించుకునే వాళ్ళు.

ఆ ఆశ్రమంలో ఎన్నో యజ్ఞాలు, యాగాలు జరుగుతూ ఉండేవి. ఆ సన్యాసి ఆ చుట్టుప్రక్కల గొప్ప జ్ఞానిగా పేరుపొందాడు. ఆయన సర్వ శాస్త్రాలను ఔపోసన పట్టాడు. ఎన్నో ఉపనిషత్తులను, వేదాలను అధ్యయనం చేశాడు. తన బోధనలతో జనాలను ఆకట్టుకునేవాడు. ఉర్రూతలూగించేవాడు. అతని ప్రవచనాలు అందరినీ మంత్ర ముగ్ధులను చేసేవి. తన అద్భుతమైన ప్రతిభతో అతన్ని అభిమానించే అందరికీ ఇష్టుడయ్యాడు.

ఆశ్రమానికి సమీపంలోనే ఒక వేశ్యా గృహం ఉండేది. అందులో ఒక వేశ్య నివశించేది. ఆమె చాలా అందంగా వుండేది. సౌందర్యానికి నిలువెత్తు నిదర్శనంగా వుండేది . రోజూ ఎందరో విటులు ఆమె ఇంటికి వస్తూ వెళుతూ ఉండేవారు.

సన్యాసి రోజూ ఇదంతా గమనిస్తూ ఉండేవాడు. తన భోధనలు ప్రజలకు వినిపిస్తున్న అతను ఎన్నో ప్రార్థనలు చేస్తూ ఉన్నా వాటి వెనుక వేశ్యకు సంబంధించిన ఆలోచనలు అతని మెదడులో మెదులుతూ ఉండేవి.

"నేను శాస్త్రాల గురించి, సర్వసంగ పరిత్యాగం గురించి చెప్పుకుంటూ కాలం గడుపుతూ ఉంటే ఈ వేశ్య మాత్రం ఎందరో విటులతో సుఖించి, ఆనందాన్ని పొందుతోంది. సర్వసుఖాలను అనుభవిస్తుంది. జీవితం అంటే ఆమెదే కదా..! అదృష్టమంటే ఆమెదే కదా..!" అనుకుంటూ ఉండేవాడు.

ఆ వేశ్య ఎప్పుడైనా ఆశ్రమం ముందు నుంచి నడిచిపోతూ " ఈ సన్యాసి ఎంత పవిత్రమైన జీవితం గడుపుతున్నాడు..! నిత్యం భగవన్నామ సంకీర్తనలతో, భగవంతుని గురించిన మంచి విషయాలను భక్తులకు వివరిస్తూ ఎంతో ప్రశాంతంగా ఉన్నాడు..! జీవితం అంటే ఆయనదే కదా..! నాది నీచమైన బతుకు. హీనమైన బ్రతుకు. పూర్వ జన్మలో పాపం చేసుకుని వుండటం వలన నేను ఈ వేశ్య జన్మ ఎత్తాను. ఈ జన్మకి ఇంతే కాబోలు' అని పశ్చాత్తాపంతో కుమిలిపోయేది.

సన్యాసి, వేశ్య ఏకకాలంలో మరణించారు. దేవదూతలు వేశ్యను స్వర్గానికి తీసుకెళ్లారు. యమభటులు సన్యాసిని నరకానికి తీసుకెళ్లారు. అప్పుడు సన్యాసి యమభటుల్ని ఆపి "ఆగండి ..ఆగండి..! ఎక్కడో ఏదో పొరపాటు జరిగింది. నేను నిత్యం సత్య ప్రవచనాలతో నిర్మలమైన జీవితం గడిపిన యోగిని. నేను ఎట్లాంటి పాప కార్యాలు చేయలేదు. నన్ను ఎందుకు నరకానికి తీసుకెళ్తున్నారు..? అనునిత్యం వేశ్య వృత్తిలో ఉంటూ పాప పంకిల జీవితం గడిపిన ఆ వేశ్యను దేవదూతలు స్వర్గానికి ఎందుకు తీసుకెళ్తున్నారు..? నేను దేవదూతలతో స్వర్గానికి, ఆమె యమ భటులతో నరకానికి వెళ్లాలి. ఇదే సరి అయినదని నేను భావిస్తున్నాను. మీరు ఎక్కడో పొరపాటు పడి వుంటారు"

అన్నాడు.

దానికి ఆ యమ భటులు ఆ సన్యాసిని క్రిందకు చూడమన్నారు. ఆ సన్యాసి శవాన్ని పూలరథం లో ఊరేగిస్తూ వేలమంది జనం వెంట వెళుతున్నారు. భగవాన్ నామ సంకీర్తనలతో పరిసరాలు ప్రతిధ్వనిస్తున్నాయి. ఆ దృశ్యం చూసి సన్యాసి ఆనందించాడు. మరోవైపు వేశ్య శరీరాన్ని ఖననం కూడా చేయకుండా స్మశానంలో ఒక మూల పడేశారు. ఎవరూ పట్టించుకోలేదు. కాకులు, గ్రద్దలు పీక్కు తింటున్నాయి.

సన్యాసి యమ భటులతో "చూశారు కదా నా గొప్పతనం..! నా పవిత్రత..!" అన్నాడు తల పైకి ఎగరేస్తూ గర్వంగా.

అప్పుడు యమభటులు "ప్రపంచంలో పైకి కనిపించడానికి ,మనసు లోపల ఉన్నదానికి చాలా తేడా ఉంటుంది. ప్రపంచం పై పైన జరిగే దాన్నే పట్టించుకుంటుంది. నువ్వు బ్రతికి ఉన్నన్ని రోజులు వేశ్య గురించే ఆలోచించావు. ఆమె అంతులేని సుఖాలలో ఓలలాడుతుందని అనుకున్నావు. నీ జీవితంలో ఆనందం లేదని , అర్థం లేదని అనుకుంటూ గడిపావు. కానీ ఆ వేశ్య తాను నీచవృత్తి లో ఉన్నా పవిత్రమైన హృదయంతో పరితపించింది. నువ్వు పై పైన దేవుని భజన చేస్తే ఆమె పరవశంగా భగవంతుని కీర్తించింది. నిన్ను అదృష్టవంతుడిగానూ.. నీది ఉత్తమ జీవితమని తలపోసింది. అందుకే ఆమెకు స్వర్గ ప్రాప్తి ,నీకు నరక ప్రాప్తి" అన్నారు.

ఆ మాటలు విన్న సన్యాసి నోట మాట రానివాడిలా స్థాణువైపోయాడు.

– జి.రంగబాబు
అనకాపల్లి, 9440190669

## భక్తుల కొంగు బంగారం...శాతవాహనుల శివాలయం

గోదావరీ నదీ దక్షిణ తీరమున పరివ్యాపితమైయున్న కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భార తీయులకు సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత కాల ప్రవాహంలో కొట్టుకొనిపోయినా, ఔత్సాహికులైన చారి త్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలి తంగా కథలుగా, గాథలుగా,



నోళ్ళలో, రాళ్ళలో, ఆకులలో, రేకు లలో, అక్కడక్కడా నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రా గలిగింది. శాతవాహన వంశానికి మూలపురుషుడని భావింపబడే శ్రీముఖుడు కోటిలింగాలను రాజధా నిగా చేసుకుని పాలించాడనడానికి ఆధార భూతమైన, ఆయన నాణాలు కోటిలింగాలలో లభ్యమైనాక చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. అవిభక్త కరీంనగర్, ప్రస్తుత జగిత్యాల జిల్లాలో ధర్మపురి నియోజక వర్గంలో, ధర్మపురి క్షేత్రానికి 19కి.మీ.ల దూరాన వెల్లటూరు మండలం లోని గోదావరి, పెద్దవాగు సంగమ స్థాన మందుగల కోటిలింగాలలోని పుట్టుకోట గోడలు (పూర్వపు కోటలు) ఆంధ్రదేశ పాలకు లైన శాతవాహనుల తొలి రాజులకు ఆటపట్టయినవి. హాల చక్రవర్తిగాథా సప్తశతిలోని గోదావరీ వర్ణన ఆధారంగా, లభ్యమైనట్టి సిముఖ నాణాలను బట్టి కోటిలింగాల శాతవాహనుల బలిష్ట దుర్గమని స్పష్టమైంది. కోటిలింగాల సమీపమునగల గుట్ట జైనము నుల కావాస స్థానముగ నుండేదని తెలుస్తున్నది. ఒకనాడు ఇక్కడి గోదావరి ఓడరేవు ద్వారా వాణిజ్య సరుకులు బంగాళాఖాతం తద్వారా ఇతర ప్రాంతాలకు రవాణా జరిగేదని చారిత్రక పరిశోధకులు తేల్చారు. సమీపాన క్రీ.పూ.రెండవ శతాబ్దపుబౌద్ధ స్థూపం పాషాయిగాం గుట్టపైన ఉండేది. ప్రస్తుతం మధ్యయుగానికి చెందిన దేవాలయం గ్రామంలో ఉంది. రెండు గర్భగృహాలకు ఉమ్మడి మంటప ముంది. ప్రతి గర్భ గృహంలో అంతరాళం ఉంది. ప్రధానాలయంలో కోటీశ్వరుడు లింగరూపుడుగా ప్రతిష్ఠితు డుకాగా, దక్షిణ దిశలో ఉత్తర ముఖ గర్భగృహంలో సిద్ధేశ్వరుడు లింగరూపుడై ఉన్నాడు. ఆలయం చాళుక్య కళారీతులలో నుండి గోదావరి ఒడ్డున అనేక శిల్ప ప్రతిమలున్నాయి. పురావస్తు శాఖచే త్రవ్వకాలు జరపబడి, పర్యాటక శాఖ గుర్తింపు పొందింది. ప్రస్తుతం పర్యాటక శాఖ పక్షాన రెండు బోట్లు జల విహారానికి కేటాయించారు. స్థానికుల, దాతల చేయూతతో, ధర్మకర్తల మండలుల కృషితో, ప్రత్యేక నిధులను ప్రోగు చేసుకుని దేవస్థానాన్ని అభివృద్ధి పరుచు కున్నారు. ఇటీవలి గోదావరి పుష్కరాలలో లక్షలాది భక్తులు దర్శించాక, మిగుల ప్రచారం పొందిందీ తీర్థం , క్షేత్రం. ధర్మపురి శాసనసభ్యులుగా, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ఉన్న కొప్పుల ఈశ్వర్ చొరవతో ఇక్కడ గత పుష్కరాల సందర్భంగా అనేక పనులతో అభివృద్ధి పరిచి పుష్కరాలను ఘనంగా నిర్వహింప చేశారు.

అలాగే ప్రత్యేక నిధులతో ధర్మ కర్తల మండలి ఆధ్వర్యంలో విశేష అభివృద్ధి జరుగుతున్నది. ధర్మపురి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కొప్పుల ఈశ్వర్ కెసిఆర్ నేతృత్వంలోని తెలంగాణ మలి ప్రభుత్వంలో సంక్షేమ శాఖల మంత్రి పదవులను చేపట్టాక, ఈ ఆలయం హరిత హోటల్ తదితర నిర్మాణ ప్రతిపాదనలతో, మరింత అభివృద్ధి పనులు చేపడుతూ, పర్యాటక శోభను సంతరించు కుంటున్నది.



–ఆర్కె సంగనభట్ల
9440595494

## వినయమే విజయ సోపానం! (ఆధ్యాత్మిక చింతన)

విద్యాదధతి వినయమ్ అన్నారు. వినయమే మనకు శ్రీరామరక్ష. ఎల్లవేళలా వినయంగా ఉన్నవారిని విజయం కూడా వరిస్తుంది. నీ వెవరీవీ ' అని ఎవరైన అడిగితే హనుమంతుడు తన గురించి తాను చెప్పుకొనేను కోసలేంద్రుడి దాసుడిని?. కొంచెం వివరంగా చెప్పమంటే , ఎంత అసాధ్యమైన కార్యాన్నీ అయినా సునాయసంగా నెరవేర్చ గలిగిన శ్రీ రామచంద్రుడి సేవకుడినీ అంటాడు.. మనం మన సంస్థ తరపున మరోక సంస్థకు వెళ్ళినపుడు మనల్ని పరిచయం చేసుకోవలసిన విధానమిదే !!! . నేను ఈ విధమైన ప్రశస్తి కలిగిన ఈ సంస్థకు సంబంధించిన ఉద్యోగి నా పేరు ఫలనా ?. మన వలన సంస్థకూ , సంస్థ వలన మనకు కీర్తి రావటమంటే ఇదే !! ఇదే హనుమంతుడు మనకిస్తున్న సంపద. ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించినపుడు హనుమంతుడు రెరడు చేతులూ జోడించి శిరస్సును వంచి దానికి నమస్కరించాడు ?. ఆ బంధానికి కట్టుబడ్డాడు ?. ఒక విదిలింపు విదిలిస్తే ఆ బంధం వీడిపోతుంది ?. కానీ ఆయన దానికి కట్టుబడే ఉన్నాడు ?. ఎందుకు అంటే ఆ ఇంద్రజిత్తు స్వయంగా తనను రావణుడి వద్దకు తీసుకొని వెళ్ళతాడు కనుక ?. రావణుడిని వెతికే శ్రమ తనకు తప్పుతుంది ?. కనుక పెద్దల మాటలకు బద్ధులుకండి ?. మన గౌరవానికేమి హాని ఉండదు ?. ఇదే హనుమంతుడు మనకిచ్చిన సందేశం ?. ఈ సందేశాల్ని అర్థం చేసుకొని , మనం అనుదినం జీవితంలో ఆచరించాలి. అప్పుడే మనకు విజయాలు వరిస్తాయి. వినయంగా ఉండడంలో తప్పులేదు.

## "భక్తులకు కైలాస ప్రాప్తిని ప్రసాదించే శివరాత్రి"

హిందువులకి అతి ముఖ్యమైన పండుగలలో మహా శివరాత్రి ఒకటి. ఈ మహా పర్వదినం నాడు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివుని పూజిస్తారు. ఈ పర్వదినం రోజు భక్తులు ఉపవాసం, జాగారం వుండి శివున్ని భక్తితో కొలుస్తారు. ఎంతో అంగరంగ వైభవంగా ప్రతి శివాలయంలో విశేషమైన పూజలు చేస్తారు. పెద్ద పెద్ద శివాలయాల్లో మూడు రోజులు స్వామి వారు పూజలు అందుకుంటూ తిరుణాళ్ళలాగా చేస్తారు. ఊరు ఊరంతా భక్తులతో కిటకిటలాడుతూ అంబరాన్నంటే సంబరాలు జరుగుతాయి. మహా శివుడు దివి నుండి భువికి దిగి వచ్చాడా అన్నంత కోలాహలంగా ఉంటుంది భూమండలమంతా. ఈ సంబరాల్ని చూసి భూమాత పరవశించిపోతుంది. ప్రకృతి మాత కూడా పులకరించి పోయి పిల్లగాలుల్ని వింధ్యామరల్లా వీస్తుంది ఆ పరమ శివుడికి.

ఇలా మనకి భగవంతుని యొక్క ఆరాధనా విధాన కాలంలో ఎలా జరగాలి అన్న విషయాన్ని ఋషులు పండితులు నిర్దేశించారు. చాంద్రమానాన్ని పాటించే సంప్రదాయంలో ఉన్న మనం ప్రతి నెల మాస శివరాత్రి నిర్వహిస్తున్న మనం ఒక నెలలో చేసే శివరాత్రి "మాస శివరాత్రి" అయితే సంవత్సరంలో ఒకరోజు చేసేటువంటి శివరాత్రిని "మహాశివరాత్రిగా" పరిగణిస్తాము. ప్రతినెలా కూడా కృష్ణపక్షంలో అమావాస్య తిధికి ముందు వచ్చేటువంటి చతుర్దశి రాత్రి అంటే అర్ధరాత్రి వరకు ఉంటే దానిని మాస శివరాత్రి అని పిలుస్తాము. ఈ రెండు రాత్రి సంబంధమై ఉంటాయి. ఈ 'రాత్రి' అనే మాట చీకటికి సంకేతం. అందునా అర్ధరాత్రి అన్నమాట కటిక చీకటికి సంకేతం. అందుకే సనాతన ధర్మంలో ఉపాసన అంతా కూడా రాత్రి పేరుతోనే ఉంటుంది.

ఈ శివరాత్రి మాఘ మాసంలో బహుళపక్ష తిధికి ముందు ఉండేటువంటి చతుర్దశి రోజు అర్ధరాత్రి వేళ లింగోద్భవం ఉంటుంది. అలాగే జ్యోతిర్లింగం పుదు



తుంది. ఈ జ్యోతిర్లింగం పుట్టినటువంటి కాలాన్ని 'మహా శివరాత్రి' అంటారు. ఈరోజు భక్తులు ఉపవాసం, జాగారం ఉండి శివుని భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. ఇలా జాగారం, ఉపవాసం ఉండడంలో ఆంతర్యం గురించి అనేక పురాణ గాధలు ప్రాచుర్యంలో ఉన్నాయి. పూర్వకాలం సుస్వరుడనే బోయవాడు ఉండేవాడు. అతను రోజు అడవిలో ఉండే జంతువుల్ని పక్షుల్ని వేటాడి వాటి మాంసాన్ని అమ్మి కుటుంబాన్ని పోషించేవాడు. ఒకరోజు అతను ఎంత వేటాడినా ఒక్క జంతువు కూడా దొరకాక పోవడంతో దిగులుగా ఉండి కుటుంబాన్ని ఎలా పోషించాలాని ఆలోచిస్తాడు. అప్పటికే రాత్రి అవడంతో అక్కడ బిల్వ వృక్షం కనపడడంతో అక్కడికి వెళ్లి ఆ చెట్టు ఎక్కి కూర్చుంటాడు. పగలంతా ఏమీ తినకపోవడంతో నీరసంగా ఉంటాడు. రాత్రంతా ఎలా కాలక్షేపం చెయ్యా లాని అనుకొని వెంటనే బిల్వ వృక్షానికి చెందిన ఆకులను ఒక్కొక్కటి తెంచి క్రింద పడేస్తుం టాడు. ఆ ఆకులు అనుకోకుండా చెట్టుకిందనే ఉన్న శివలింగంపై పడతాయి. ఇలా ఆకుల్ని తెంచుతూ అతనికి తెలియకుండానే జాగారం చేస్తాడు. తెల్లవారగానే ఇంటికి చేరుకుం టాడు.

ఆ తర్వాత కొంతకాలానికి బోయవాడు మరణిస్తాడు. నేరుగా కైలాసం చేరుకుంటాడు. ఆరోజు మహాశివరాత్రి అని బోయవానికి తెలియదు. అతనికి తెలియకుండానే శివుని పూజించి జాగారం, ఉపవాసం ఉంటాడు. దాంతో మరణానంతరం అతనికి కైలాస ప్రాప్తి లభిస్తుంది. అందుకే శివరాత్రి రోజు ఉపవాసం ఉండి జాగారం చేస్తే మరణానంతరం కైలాస ప్రాప్తి లభిస్తుందని పండితులు చెబుతుంటారు. మహాశివుని ఆదిదేవుడు, నిర్గుణ, నిరాకార, నిరామయుడని, భోళా శంకరుడు అని పెద్దలు చెబుతుంటారు. ఇలా అనేక రూపాల్లో పూజించే పరమేశ్వరుడి నివాసం కైలాసం. ఈయన నిత్యం తపస్సులో మునిగితేలుతుంటాడు. కైలాసానికి సమీపంలో ఉండే పర్వతరాజైన హిమవంతుడి కుమార్తె పార్వతి. ఆమె ఎంతో వినయ, విధేయతలతో ఉండేది. ఈమెకు చిన్నతనం నుంచి పరమేశ్వరుడిని వివాహమాడాలని కోరిక ఉండేది. ఒకరోజు నారదుడు హిమవంతుడి ఆస్థానానికి వచ్చాడు. పార్వతి మనసులోని కోరికను తెలుసుకొని హిమవంతుడికి చెప్తాడు. తండ్రి ఎంత చెప్పినా పార్వతి వినకపోవడంతో రాజు కుమార్తెను తీసుకొని శివుని వద్దకు వెళ్లి తన కుమార్తె మనసులో మాటని చెప్తాడు.

శివుడు ఒప్పుకోక పోవడంతో పార్వతిశివుని పూజిస్తూ సేవలు చేస్తూ అక్కడే ఉండేది. ఆ సమయంలో తారకాసురుడు స్వర్గాన్ని చుట్టుముట్టాడు. శివుని కుమారుని చేతిలో మరణించేలా వరం కోరుకుంటాడు రాక్షసుడు. ఈ విషయం బ్రహ్మదేవునికి తెలిసి శివుని తపస్సుని భగ్నం చేయించాడు. దాంతో శివుడికి పార్వతి దేవినిచ్చి వివాహం చేయించారు. శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.

శివుడు ఈ పేరు వింటే పార్వతి, గంగా, నాగేంద్రుడే కాకుండా శివుడికి అత్యంత ప్రీతి ప్రాత్రమైన మరో పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తుంది. అదే "నంది" ఈ నంది శివుని వాహనం. ఈ నంది శివునితో పాటే ఉంటూ శివునికి వాహనంలా మారే అదృష్టం కలిగింది. నంది ఇలా శివుని వాహనంలా మారడాటానికి పురాణ గాథ ప్రాచుర్యంలో ఉంది. శిలాధ అనే మునీశ్వరుడికి పిల్లలు లేకపోవడంతో శివుని గురించి తపస్సు చేయడం మొదలుపెట్టాడు. కొంతకాలానికి ముని భక్తికి మెచ్చి శివుడు ప్రత్యక్షమై వరం కోరుకోమని అడిగాడు. "స్వామి నాకు బిడ్డలు లేరు బిడ్డని ప్రసాదించు" అని వేడుకున్నాడు. శివుడు ఇచ్చిన వరానికి పరవశించిపోతూ ఇంటికి వెళ్ళాడు. పొలానికి వెళ్లి దున్నుతుంటే ఓ పసిబిడ్డ కనిపిస్తాడు. ఆనందంతో ఇంటికి తీసుకెళ్ళి "నంది" అని పేరు పెట్టాడు. ఓ రోజు ఇద్దరు మునులు శిలాధముని ఇంటికి వచ్చారు. వారు నందిని చూసి ఒకింత బాధపడుతూ వెళ్లారు. శిలాధా కంగారుగా మునుల వద్దకు వెళ్లి కారణం అడిగాడు. వాళ్ళు "నీ కుమారుడు అల్పాయుష్కుడు" అని చెప్తారు. ఈ విషయం కొడుక్కి చెబుతాడు. "నాన్న నువ్వు బాధపడకు అన్ని ఆ శివుడే ఏచూసుకుంటాడు" అని అంటాడు. కొడుకు తండ్రి దీవెనలు అందుకొని నదిలో స్నానమాచరించి శివుని దర్శనం కోసం తపస్సు చేస్తాడు. దాంతో శివుడు ప్రత్యక్షమై వరం కోరుకోమంటాడు. "స్వామి నేను ఎప్పటికీ మీతోనే ఉండిపోవాలని ఉంది" అంటాడు. అప్పుడు శివుడు నేను ప్రయాణించే నా వాహనం ఎద్దు, అది దూరమైంది. కాబట్టి నీ మొఖం ఎద్దులా మారిపోతే నువ్వు ఎప్పటికీ నాతోనే ఉండిపోవచ్చు, నా గణాలకు అధిపతివి అవుతావు అంటాడు. నంది అప్పటినుండి శివుని వాహనంగా, అలాగే శివగణాలకు అధిపతిగా మారిపోయాడు నంది.

ఇలా శివుడు లింగాకారంలో ఆవిర్భవించిన రోజు శివపార్వతుల కళ్యాణం జరిగిన రోజు నందిని వాహనంగా స్వీకరించిన రోజున మహాశివరాత్రి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించి శివుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ఉపవాసం జాగారం చేసి మరుసటి రోజు పంచభక్ష పరమాన్నాలు శివునికి నివేదన చేసి ప్రసాదంగా స్వీకరిస్తే ఆ పరమశివుడు మనందరినీ "విజయోస్తు" అంటూ ఆశీస్సులు అందిస్తాడు. అందరికీ మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు.



– పింగళి భాగ్యలక్ష్మి,
గుంటూరు
కాలమిస్టు రచయిత్రి, ఫ్రీ లాన్స్ జర్నలిస్టు,
ఫోన్: 9794725609

# జాతీయ వార్తలు

## టర్కీ-సిరియా తర్వాత, ఫిలిప్పీన్స్‌లో భూకంపం

### ప్రకృతి విపత్తు భారతదేశానికి హెచ్చరిక

**టర్కీ-సిరియా,ఫిబ్రవరి 17 (ప్రజా మంటలు):** ఫిలిప్పీన్స్‌లోని మస్బేట్ ప్రాంతంలో బలమైన భూకంపం సంభవించింది. యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ప్రకారం, భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.1గా నమోదైంది. ప్రాణ నష్టంపై ఎలాంటి సమాచారం లేదు. అలాగే సునామీ హెచ్చరిక కూడా లేదు. ఇటీవల టర్కీ, సిరియాలో సంభవించిన తీవ్ర భూకంపం కారణంగా భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిన సంగతి తెలిసిందే.

టర్కీలో భయంకరమైన భూకంపాన్ని డచ్ పరిశోధకుడు ఫ్రాంక్ హూగర్‌బీట్స్ ముందే ఊహించినట్లు చెబుతున్నారు. అది ఇప్పుడు నిజమైంది. భారత్, పాకిస్థాన్‌లకు ఆందోళన కలిగించే మరో జోస్యం చెప్పాడు. ఇప్పుడు ఆసియా దేశాలు విపత్తులో ముందు వరుసలో ఉన్నాయని అన్నారు. తదుపరి భూకంపం ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రారంభమై పాకిస్తాన్ మరియు భారతదేశం మీదుగా హిందూ మహాసముద్రంలో ముగుస్తుందని ఫ్రాంక్ పేర్కొన్నాడు. మీడియా కథనాల ప్రకారం, వాతావరణ గ్రేడియంట్ పైకి వెళితే, ఆసియా దేశం భూకంపాలతో బాధపడుతుందని మనకు తెలుస్తుందని ఫ్రాంక్ చెప్పారు. ఫ్రాంక్ హూగర్‌బిట్స్ సోలార్ సిస్టమ్ జామెట్రీ సర్వే అనే సంస్థలో పరిశోధకుడు.

## హాపస్ మామిడికాయ-నమ్మశక్యం కానీ బాక్స్ ధర

**ముంబై, ఫిబ్రవరి 17 (ప్రజా మంటలు):** పండ్లలో రారాజుగా పిలుచుకునే మామిడి ఇప్పుడు మెల్లగా మార్కెట్‌లోకి వస్తోంది. గతేడాదితో



పోలిస్తే ఈ ఏడాది నెల ముందుగానే మార్కెట్‌కు మామిడి కాయలు వచ్చాయి. ముంబై అగ్రికల్చర్ ప్రొడ్యూస్ మార్కెట్ కమిటీ ప్రకారం, 479 బాక్సుల హాపస్ మామిడి పండ్లు ఇక్కడకు వచ్చాయి. ఫిబ్రవరిలో ఇంత మామిడి రావడం ఇదే తొలిసారి. మార్కెట్ నిండా మామిడి కాయలు ఉండడంతో మార్కెట్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

మార్కెట్‌లో 4 నుంచి 7 బాక్సుల మామిడి పండ్ల ధర దాదాపు 3500 నుంచి 8000 రూపాయల వరకు పలుకుతోంది. ముంబయి ఏపీఎంసీలో మామిడి ఆదాయం పెరిగి, రెండు రోజుల్లో దాదాపు 1000 బాక్సులు వచ్చాయి. సాధారణ మామిడి కాయలు ఒక్కో పెట్టెకు దాదాపు రూ.2000, అయితే నాణ్యమైన మామిడికాయలు ఒక్కో పెట్టెకి దాదాపు రూ.10,000 వరకు ఉంటుంది. వచ్చే నెల నుంచి మామిడికాయల రాక పెరిగినప్పుడు ధర తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు

## ఆర్మీ జవాన్‌ను కొట్టి,చంపిన కేసులో 6గురి అరెస్ట్

### తమిళనాడులోని కృష్ణగిరిలో ఉద్రిక్తత

**కృష్ణగిరి (తమిళనాడు) ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** తమిళనాడులోని కృష్ణగిరిలో ద్రావిడ మున్నేట్ర కజగం (డి ఏం కె) కార్యకర్త, అతని సహచరులు కనికరం లేకుండా కొట్టడంతో ఒక ఆర్మీ జవాన్ మరణించాడు. ఈ కేసులో ఆరుగురిని అరెస్టు చేశారు. 29 ఏళ్ల లాన్స్ నాయక్ ఎం. ప్రభుపై చిన్నస్వామి అనే పార్టీ కార్యకర్త దాడి చేసి దారుణంగా కొట్టారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన జవాన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ఫిబ్రవరి 8న పోచంపల్లిలోని వెలంపట్టి పట్టణ పంచాయతీ వాటర్ ట్యాంక్ దగ్గర బట్టలు ఉతకడంపై డీఎంకే కార్యకర్త చిన్నస్వామితో ప్రభు, అతని సోదరుడు ప్రభాకరన్‌లు వాగ్వాదానికి దిగారు. అదే రోజు సాయంత్రం చిన్నస్వామి, అతని సహచరులు ప్రభు, ప్రభాకరన్‌లపై దాడికి పాల్పడ్డారు. ప్రభుని హొసూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. లెఫ్టినెంట్ కల్నల్ ఎన్. త్యాగరాజన్ ట్వీట్ చేస్తూ, "ఆర్మీ జవాన్ ప్రభును పోచంపల్లి ప్రాంతంలో డీఎంకే కౌన్సిలర్ చిన్నస్వామి కనికరం లేకుండా కొట్టారు, ఆ తర్వాత అతను మరణించాడు. తమిళనాడు ముఖ్యమంత్రి తగిన చర్యలు తీసుకోవాలి. ఆల్ ఇండియా ఎక్స్-సర్వీస్‌మెన్ కౌన్సిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా నేను ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.

## గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా కుమారి సోనియాబెన్ గోకానీ ప్రమాణ స్వీకారం

**గాంధీనగర్, ఫిబ్రవరి 17 (ప్రజా మంటలు):**



రాజ్‌భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌జీ, గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా కుమారి సోనియాబెన్ గిరిధర్ గోకా నితో ప్రమాణం చేయించారు. రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్యమంత్రి భూపేంద్రభాయ్ పటేల్, గుజరాత్ శాసనసభ స్పీకర్ శంకర్‌భాయ్ చౌదరి, రిటైర్డ్ సుప్రీం కోర్టు జస్టిస్ బెల్లా బెన్ త్రివేది, రాష్ట్ర న్యాయశాఖమంత్రి రిషికేష్‌భాయ్ పటేల్ పాల్గొన్నారు.

## మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ పేరు మార్పుకు కేంద్రం ఆమోదం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 (ప్రజా మంటలు):** మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ నగరం పేరును ధరాశివ్‌గా మార్చేందుకు ఆమోదం తెలిపామని, అయితే ఔరంగాబాద్ పేరును ఛత్రపతి శంభాజీనగర్‌గా మార్చడానికి ఆమోద ప్రక్రియ కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం బాంబే హైకోర్టుకు తెలిపింది. ఈ రెండు నగరాల పేర్లను మార్చాలని మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి ఏమైనా ప్రతిపాదన వచ్చిందా లేదా అని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్వీ గంగాపూర్వాలా, జస్టిస్ సందీప్ మార్నేలతో కూడిన ధర్మాసనం గత నెలలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన వచ్చిందని అదనపు సొలిసిటర్ జనరల్ అనిల్ సింగ్ తెలిపారు. ఉస్మానాబాద్ విషయానికి వస్తే, ఫిబ్రవరి 2న రాష్ట్రానికి తెలియజేసామని, పేరు మార్పుపై అభ్యంతరం లేదని, అయితే ఔరంగాబాద్ పేరు మార్పుపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఇది ప్రాసెస్ చేయబడుతోంది. ఈ వాంగ్మూలాన్ని అంగీకరించిన కోర్టు ఈ అంశంపై తదుపరి విచారణను ఫిబ్రవరి 27కి వాయిదా వేసింది.

## 'బిజెపి-ఎన్‌సిపి కూటమికి శరద్ పవార్ ఆమోదం ఉంది' ఫడ్నవీస్

**ముంబై, ఫిబ్రవరి 17 (ప్రజా మంటలు):** 2019 నవంబర్‌లో



నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అజిత్ పవార్‌తో కలిసి తాను ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి ఎన్‌సిపి అధినేత శరద్ పవార్ మద్దతు ఉందని తన వాదనకు కట్టుబడి ఉన్నానని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ అన్నారు. ఫడ్నవీస్ తన మాట 100 శాతం నిజమని అన్నారు. ఈరోజు జరుగుతున్న సమస్యలపై నేను వ్యాఖ్యానించనని, భవిష్యత్తులో తప్పకుండా మాట్లాడుతానని, ఇంకా సమయం రాలేదని ఉప ముఖ్యమంత్రి ఫడ్నవీస్ కొంతకాలం క్రితం చెప్పారు.







# శ్రీ మడీలేశ్వర స్వామి ఆలయములో ఘనంగా రుద్ర హెూమం

**జగిత్యాల ఫిబ్రవరి 17( ప్రజా మంటలు):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీ మడేలేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రుద్ర హెూమం నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. శివనామస్మరణతో ఆలయం అంతా మారుమోగింది. వైదిక క్రతువులు అల్వాల. దత్తాత్రేయ శర్మ, సిరిసిల్ల .రాధాకృష్ణ శర్మ ,చంద్రశేఖర్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు ,సిరిసిల్ల. పార్థసారథి శర్మ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు, రజక సేవా సంఘం సభ్యులు ,భక్తులు పాల్గొన్నారు.





# కెసిఆర్ వ్యక్తి కాదు..శక్తి

### బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపిన పోచారం

**హైదరాబాద్,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** కేసీఆర్ అంటే వ్యక్తి కాదు శక్తి అని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎనమిదిన్నర సంవత్సరాలలో రాష్ట్రంలో అన్ని రంగాలలో ముందు ఉన్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం ప్రభుత్వం నుంచి సహాయం పొందుతున్నారని..అన్ని వర్గాలకు సహాయం అందుతోందన్నారు. తెలంగాణలో అభివృద్ధి చూసి వేరే రాష్ట్రాలలో అమలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణతో పాటు దేశ విదేశాలలో కేసీఆర్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. తెలంగాణలో ఉన్న పథకాలను చూసి పక్క రాష్ట్రం వాళ్ళు ఈర్ష పడుతున్నారని అన్నారు. కేసీఆర్ లాంటి నాయకుడి కోసం దేశంలో ప్రజలు ఎదురుచుస్తున్నారని పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన కేవలం ఎనిమిది సంవత్సరాలలోనే సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ రంగాలలో రాష్ట్రాన్ని అగ్రభాగంలో నిలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వం ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి ఎంతో అవసరమని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. వ్యవసాయం పండుగ లాంటిదని ప్రజలకు తెలియజేస్తూ రైతు సంక్షేమం కొరకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కేక్ కట్ చేసిన శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా వేడుకల్లో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు. కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కేసీఅర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో రాణించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బర్త్ డే సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియ జేసారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబ రాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జీవింతాంతం ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఓటమెరుగని నేతను నేను.. పిచ్చి విమర్శలు మానుకోవాలి

### రేవంత్, షర్మిలకు ఎర్రబెల్లి హెచ్చరిక

**జనగామ,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** తాను ఓటమే ఎరుగని నాయకుడినని, ఎక్కడ పోటీ చేసినా గెలుస్తానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ విశ్వాసం వ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, వైఎస్ఆర్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల చేస్తున్న పాదయాత్రలపై ఎర్రబెల్లి కీలక వ్యాఖ్యలు చేశారు. పాదయాత్ర పేరుతో రేవంత్ రెడ్డి కార్లల్లో తిరుగుతున్నాడని ఆరోపించారు. కొన్ని గ్రామాలలోకి కాంగ్రెస్ పార్టీ నాయకులే రానివ్వడం లేదన్న ఆయన.. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదని చెప్పారు. చంద్రబాబు ఏజెంటుగా రేవంత్ రెడ్డి వెల్లాడని, తెలంగాణ కోసం పట్టుబట్టి చంద్రబాబుతో మొదటగా లెటర్ ఇప్పించామన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేశాడన్న ఎర్రబెల్లి... తన రాజకీయ చరిత్రలోనే తనపై చిన్న కేసు కూడా లేదని తెలిపారు. తనకు చదువురాదన్నారని, తాను చదివింది ఇంటర్ మీడియట్ అని.. కానీ తాను ప్రజల మనోభావాలు చదివానని, మీలా ప్రజలను ఎలా మోసం చేయాలో చదవలేదని ఎర్రబెల్లి సెటైరికల్ కామెంట్స్ చేశారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిశానన్న ఆయన... మంత్రినయ్యానని చెప్పారు. కేసీఆర్ గురించి, నా గురించి మాట్లాడే అర్హత లేదని ఎర్రబెల్లి తేల్చి చెప్పారు. తాను భూమి కబ్జా చేశానని ఋజువు చేస్తే రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. షర్మిల పిచ్చి పిచ్చి మాటలు మానుకో అని ఎర్రబెల్లి హెచ్చరించారు. ప్రజల్లో మీకు స్పందన లేదని, మీ పాదయాత్ర బంద్ చేయాలంటే నిమిషం పట్టదని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలే ఆపాలని చూస్తున్నారన్న ఆయన... వాళ్లే ఉరికించి కొడతారని విమ



ర్శించారు. తెలంగాణ అభివృద్ధి రేవంత్ రెడ్డికి, షర్మిలకు కనపడటం లేదా.. అని ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి ప్రశ్నించారు. కరువు గడ్డ జనగామకు నీళ్లు తెచ్చిన ఘనత మాదని గొప్పగా చెప్పుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలో డబ్బులు విడుదల చేసి కాల్వలతో రిజర్వాయర్లు నింపామని చెప్పారు. వీరిద్దరూ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. పాదయాత్ర లో 500 మందిని కాంట్రాక్ట్ తీసుకొని చేస్తున్నారన్న ఆయన.. మహారాష్ట్ర నుండి, కాళేశ్వరం నుండి ఉమ్మడి వరంగల్ కు పుష్కలంగా నీళ్లు వస్తున్నాయని తెలిపారు. రేవంత్ రెడ్డి మాటలు తుపాకీ వెంకటి రామునిలా ఉంటాయని ఎర్రబెల్లి కామెంట్ చేశారు.

# చివరిదశకు నిజామాబాద్ ఐటి హబ్

### అనేక పట్టణాల్లో ఐటి విస్తరణకు ప్రణాళికలు

### వెబ్‌నార్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

**నిజామాబాద్,ఫి బ్రవరి17(ప్రజామంటలు):**



నిజామాబాద్ నగరంలో ఏర్పాటవుతోన్న ఐటీ హబ్ పనులు చివరి దశకు చేరుకున్నాయని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. హైదరాబాద్‌తోపాటు అనేక టైర్ 2 నగరాల్లో ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. నిజామాబాద్ నగరంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఐటీ హబ్‌లో సదుపాయాలపై నిర్వహించిన వెబి నార్‌లో కవిత పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో కంపెనీలు ఏర్పాటు చేయడానికి లాండ్ బ్యాంక్ అందుబాటులో ఉండటంతో పాటు, ప్రభుత్వం నుంచి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. నిజామాబాద్‌లో ఐటీ విద్య నందించే అనేక విద్యా సంస్థలతో పాటు, కోచింగ్ సంస్థలు కూడా ఉన్నాయన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులతో పాటు, డిఎలొమా విద్యార్థులకు సైతం మెరుగైన అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. స్థానిక యువతకు ఐటీ ఉద్యోగావకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో నిజామాబాద్ నగరంలో ఐటీ హబ్ మంజూ రైందని బీఆర్ఎస్ పార్టీ ఎన్నారై కో-ఆర్డినేటర్ మహేష్ బిగాల అన్నారు. 'నిజామాబాద్ నగరంలో ఏర్పాటవుతున్న ఐటీ హబ్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఐటీ హబ్ భవనం అన్ని హంగులతో ముస్తాబైంది. ఐటీ హబ్‌లో వివిధ దేశాల కంపెనీలను తీసుకు రావడానికి అమెరికాలోని అట్లాంటా, న్యూజెర్సీ, డల్లాస్, వాషింగ్టన్ డీసీ, చికాగో నగరాల్లో పర్యటించి ఐటీ హబ్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరడం జరిగింది. ఈ నేపథ్యంలో వివిధ దేశాలకు చెందిన ఐటీ కంపెనీలు ఇక్కడికి రానున్నాయి' అని ఆయన వివరించారు. అనంతరం ఎమ్మెల్యే గణెశిష్ బిగాల మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో దూసుకు పోతుందన్నారు. అలాగే నిజామాబాద్ జిల్లాని సీఎం కేసీఆర్ చొరవతో అన్ని రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. ఐటీ హబ్‌తో నిజామాబాద్ జిల్లాలోని వెయ్యి మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 వేల ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలిపారు. జిల్లాకు చెందిన చాలా మంది ఇతర దేశాల్లో, హైదరాబాద్, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో ఐటీ ఉద్యోగాలు చేస్తున్నారని ఎమ్మెల్యే గణెశిష్ బిగాల పేర్కొన్నారు. నిజామాబాద్ నగరంలో ఏర్పాటవుతున్న ఐటీ హబ్‌తో స్థానికులకు ఇక్కడే ఉండి ఉద్యోగం చేసుకునే వెసులుబాటు ఉంటుందని ఆయన వివరించారు.

# శివరాత్రి వేడుకలు:సిద్ధమైన వేములవాడ

### భక్తుల రాకతో భారీగా ఏర్పాట్లు

**వేములవాడ,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** వేములవాడ మహాశివరాత్రి వేడుకల కోసం రాజన్న ఆలయం ముస్తాబైంది. వేడుకలకు వివిధ రాష్ట్రాలతో పాటు స్థానికంగా సుమారు 4 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో భారీ ఏర్పాట్లు చేశారు. సుమారు రూ.3.03 కోట్లతో పనులు చేస్తున్నారు. 400 వసతి గదులు మాత్రమే ఉండడంతో గుడి చెరువు గ్రౌండ్‌లో చలువ పందిళ్లు వేశారు. తాగునీటి వసతితో పాటు స్నానాల ఘాట్‌లు, మరుగుదొడ్లు ఏర్పాట్లు చేశారు. రాత్రి జాగరణ చేసే భక్తుల కోసం శివార్చన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీని కోసం దేశవ్యాప్తంగా కళాకారులు తరలి వచ్చారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఆలయం సిబ్బందితో పాటు ఇతర జిల్లాల నుంచి మున్సిపల్ కార్మికులు, తాత్కాలిక కార్మికుల సేవలను ఉపయోగించుకుంటున్నారు. 17 రాత్రి 9



గంటల నుండి నిశీపూజ తర్వాత అన్ని పూజలను రద్దు చేసి కేవలం భక్తుల సౌకర్యార్థం లఘు దర్శనం, కోడె మొక్కుబడి నిర్వహిస్తారు.

## వడోదరలో రాష్టంలోని 111 అడుగుల బంగారు పొదిగిన శివుని విగ్రహం

**వడోదర, ఫిబ్రవరి 17 (ప్రజా మంటలు):** వడోదర నగరంలోని సుర్‌సాగర్ సరస్సు మధ్యలో ఉన్న 111 అడుగుల శివుని విగ్రహానికి 12 కోట్ల రూపాయల వ్యయంతో బంగారు పూత పూయబడింది. మహాశివరాత్రి పర్వదినానికి ముందు విగ్రహం మీద ఉన్నముసుగును తొలగించారు. ఈ విగ్రహాన్ని మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 18న ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఆవిష్కరించనున్నారు. విగ్రహానికి బంగారు పూత పూయడానికి 17.5 కిలోల బంగారాన్ని ఉపయోగించారు. విగ్రహావిష్కరణకు ముందు స్వామిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సవలివాలా స్వామీజీ స్ఫూర్తితో దేశంలోని ఉజ్జయినిలో మాత్రమే ప్రారంభమయ్యే శివ్‌జీ కి వారయా తరహాలో మొత్తం శివ కుటుంబాన్ని శివనగరి వడోదరకు తీసుకెళ్లాలని నిర్ణయించారు.

## మోంద్వారి బీజేపీకి భుజై: హేమంత్ సోరెన్

**చత్రా, ఫిబ్రవరి 17 (ప్రజా మంటలు):** మోంద్వారీ, నిరుద్యోగంపై కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వంపై జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మాట్లాడుతూ, బిజెపి కొన్నిసార్లు మోంద్వారిని మంత్రగత్తె అని పిలుస్తుందని, అయితే ఇప్పుడు ఆమె పార్టీకి ఉంపుడుగత్తెగా మారిందని అన్నారు. జార?ండ్‌ను 20 ఏళ్లపాటు బీజేపీ పాలించింది, అయితే ఏ గిరిజన ముఖ్యమంత్రి తన పదవీకాలాన్ని పూర్తి చేయడానికి అనుమతించలేదని, ఇప్పుడు మరో గిరిజనుడు రాష్ట్ర అధికారంలో ఉన్నప్పుడు, ఆ పార్టీ అతని ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ప్రయత్నిస్తోందని చత్రా జిల్లాలో సోరెన్ ఆరోపించారు. సార్వత్రిక ధరల పెరుగుదలపై (యుపిఎ హయాంలో) ఆందోళనలు చేసిన పార్టీ, ఇప్పుడు ఎల్‌పిజి సిలిండర్ ధర రూ.1000 దాటినా, పెట్రోలు ధర రూ.100 దాటినా మౌనంగా ఉందని ముఖ్యమంత్రి సోరెన్ అన్నారు. జారండ్ అభివృద్ధి చెందడం ఇష్టంలేక రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కుట్రలు పన్నుతున్నాయని ముఖ్యమంత్రి ఆరోపించారు. జార?ండ్ మొదటి ముఖ్యమంత్రి గిరిజనుడేనని, అయితే మూడేళ్లు పూర్తికాకముందే ఆయనను పదవి నుండి తొలగించారని హేమంత్ సోరెన్ అన్నారు. .తర్వాత మరో గిరిజనుడిని ముఖ్యమంత్రిని చేశారు కానీ ఆయన కూడా మూడేళ్లకు పైగా ఆ పదవిలో ఉండనివ్వలేదు. ఇప్పుడు మరో గిరిజనుడు రాష్ట్రానికి సారథ్యం వహిస్తుంటే, ప్రభుత్వాన్ని పడగొట్టాలని పన్నాగం పన్నుతున్నారు. పైగా బీజేపీని టార్గెట్ చేశారు.

## కులగణనతో బిసిలకు న్యాయం చేయాలి: జీవన్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** కులగణన చేసి ముదిరాజ్‌లను



బీసీఏలో కలిపి రిజర్వేషన్ శాతం పెంచితే గంగపుత్రులకు అన్యాయం జరగదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. బీసీ కుల గణన చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. కుల గణన చేసి 50 శాతం ఉన్న బీసీలకు 40 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభు త్వాన్ని కోరారు. కేవలం రూ.30 కోట్లు కేటాయిస్తే బీసీ కులగణన పూర్తి చేయవచ్చన్నారు. అన్ని వర్గాల సమ న్యాయం కోసం గణన చేపట్టినప్పుడే అది సాధ్యమవుతుందన్నారు. అంతకుముందు సీఎం కేసీఆర్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేసీఆర్ తో రాజకీయంగా కలిసి పని చేశానన్న జీవన్ రెడ్డి... ఆయన నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో రాష్ట్రానికి సేవలందించాలని ఆకాంక్షించారు.

## జనగామలో క్లోరిన్ గ్యాస్ లీక్

### పలువురికి అస్వస్థతో ఆస్పత్రిలో చేరిక

**జనగామ,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో గ్యాస్ లీక్ కావడం కలకలం రేపింది. గీతా నగర్ కాలనీలో క్లోరిన్ సిలిండర్ లీక్ కావడంతో స్థానిక ప్రజలు అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వారంతా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సబ్ జైలు దగ్గర ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ వద్ద నీళ్లలో కలిపే క్లోరిన్ సిలిండర్ పైప్ గురువారం రాత్రి లీక్ అయింది. గ్యాస్ బయటికి రావడంతో చుట్టుపక్కల 40 మంది అస్వస్థతకు గురయ్యారు. శ్వాస ఆడకపోవడం, విపరీతమైన దగ్గు, వికారం, వాంతులు రావడంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసి అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. సమస్యను పరిష్కరించామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. '10 నుంచి 15 నిమిషాల వ్యవధిలోనే బాధితులు ఆస్ప త్రికి వరుస కట్టారు. శ్వాస ఆడటం లేదని, దగ్గు వస్తోందని, వికారంగా ఉందని చెప్పారు' అని ఓ డాక్టర్ వెల్లడించారు. వాటర్ ట్యాంకులో ఉన్న క్లోరిన్ గ్యాస్ సిలిండర్ లీక్ కావడం వల్ల ఇలా జరిగింది. పేషెంట్లకు చికిత్స అందిస్తున్నాం. అందరి ఆరోగ్యం నిలకడగానే ఉంది. ఎవరికీ ప్రాణాపాయం లేదు అని వివరించారు.

## ఎల్లంపల్లి నీటి కోసం రైతుల ధర్నా

**జగిత్యాల,ఫిబ్రవరి17(ప్రజామంటలు):** జగిత్యాల- కరీంనగర్ హైవేపై కోడిమ్యాల మండల రైతులు ధర్నా నిర్వహించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన రుణమాఫీ హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జగిత్యాల -కరీంనగర్ హైవేపై దాదాపు 20 నిమిషాల పాటు అన్నదాతలు ఆందోళన చేశారు. దీంతో రోడ్డుపై ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ సమయంలో రైతులకు పోలీసులు నచ్చచెప్పి రోడ్డుపై నుంచి లేపడంతో ..వాహనాలు రాకపోకలు సాగించాయి.

# పల్లె పల్లెకు బిఎస్పీ... గడప గడపకు ప్రియదర్శిని

**రామన్నపేట ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** పల్లె పల్లెకు బిఎస్పీ.... గడప గడపకు ప్రియదర్శిని కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ నియోజక వర్గం రామన్నపేట







మండలం ఉత్తటూర్ గ్రామంలో కోటి సంతకాల సేకరణ, అలాగే 25వ తారీకు జరగబోయే రాంజీ గౌతమ్ మరియు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శక్తి సభను విజయవంతం చేయాలని అక్కడ వున్న బీసీ సోదరులని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి, మండల అధ్యక్షులు మేడి సంతోష్, గద్దపాటి రమేష్, మేడి రాజు, బివిఎఫ్ కన్వీనర్ రావణ్, కృష్ణ బిఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పూజలు

**జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని పలు ఆలయాలలో శుక్రవారంనాడు జరిపిన ప్రత్యేక పూజల్లో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి



జీవన్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. అనంతరం శివ కళ్యాణం ఊరేగింపులోను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. శివరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అభయాంజనేయ ఆలయంలో అర్చకులు జీవన్ రెడ్డి పేరిట అర్చన చేశారు. శాలువాతో సన్మానం చేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు. వారి వెంట జగిత్యాల ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమాటల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, ముసిపట్ల రాజేందర్, తవుటు రాంచంద్రం, వీరబత్తిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఈరోజు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో భూ పోరాటం సందర్భంగా పాటల చిత్రీకరణ

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** ఈరోజు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో భూ పోరాటం సందర్భంగా పాటల చిత్రీకరణ జరిగింది. ఈ సమావేశానికి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గడ్డం రాజనర్సు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు బాద నరసయ్య పాటలు పాడుతూ నృత్యం చేస్తూ పాట చిత్రీకంచినాడు. ప్రత్యేకంగా ఈ గుడిసవాసులు



ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై పాటలు చిత్రీకంచినాడు భవిష్యత్తులో మీ పోరాటానికి నా పూర్తి సహకారం ఉంటుందని 90 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కార్య లక్ష్మణ్, ఊటుకూరి రాములు, జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాసు, జిల్లా ప్రజానాట్యమండలి సహాయక కార్యదర్శి శ్యామ్, మండల కార్యవర్గ సభ్యులు తండా మొండయ్య, నిమ్మల మనోహర్, ఆరేపల్లి చంద్రమౌళి, మర్రిపల్లి తిరుమల, గడ్డం లలిత, సుర మొగిలి, శనిగరపు రాజ కొమురయ్య, మేకల విజయ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ సేవా సంఘ ప్రెసిడెంట్ గా 'కుర్మ బలరామ్'

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 17 ( ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట డివిజన్ లోని బాబు జగ్జీవన్ రామ్ (బీజేఆర్ నగర్) డా.బీఆర్. అంబేడ్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైంది. కమిటీ నూతన ప్రెసిడెంట్ గా సీనియన్ బస్తీ నాయకులు కుర్మ బలరామ్ ఎన్నికయ్యారు. జనరల్ సెక్రటరీ గా పి. సత్యనారాయణ, సలహాదారులుగా రాగిడి సత్యం, మంగు వెంకన్న, బొడ్డు నర్సింగరావు లు ఎంపికయ్యారు. తమపై విశ్వాసం ఉంచి, సంఘ బాధ్యతలు అప్పచెప్పిన బస్తీ వాసులకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది.



# పిల్లల దత్తతను చట్ట ప్రకారం తీసుకోవాలి

**జనగామ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ కి చెందిన దంపతులకు నాల్గవ సంతానం అయిన 5 నెలల పాపను రాంపూర్ గ్రామం కాజీపేట్ మండలానికి చెందిన దంపతులకు నోటరీ ద్వారా దత్తత ఇచ్చారు. అంగన్వాడీ టీచర్ పర్యవేక్షణలో భాగంగా పాప లేకపోయేసరికి ఇట్టి సమాచారాన్ని ఐసిడిఎస్,సిడిపిఓ ఫ్లోరెన్స్, సూపర్వైజర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారికి సమాచారం అందించగా వెళ్లి వివరాలు ఎంక్వయిరీ చేయగా సరైన సమాధానం చెప్పకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇరువురి తల్లిదండ్రులను పిలిపించి చైల్డ్ వెల్ఫేర్ ముందు హాజరు పరచారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ జనగామ ముందు హాజరు పరచగా ఇరు కుటుంబ సభ్యులతో మాట్లాడి కన్న తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని శ్రీమతి జయంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ ఉప్పలయ్య మాట్లాడుతూ.... దత్తత అనేది చట్టప్రకారం తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరం. అల చట్టవిరుద్ధంగా ఇచ్చిన మరియు తీసుకున్న చట్టబద్ధం కానీ అక్రమ దత్తతు అవుతుందని, చట్టబద్ధం కానీ అక్రమ దత్తతను తీసుకోవడం మూలంగా ఆ దత్తత ఇవ్వబడిన పిల్లలు చట్టపరంగా వారికి రావాల్సిన హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పిల్లలకు తల్లిదండ్రుల దగ్గర పెరిగే హక్కు ఉన్నదని ఒకవేల తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలను పోషించలేని పరిస్థితి ఉంటే ప్రభుత్వానికి అప్పగించాలి తప్ప ఇలా ఇవ్వకూడదని, ప్రభుత్వానికి అందజేసే విషయం గోప్యంగా ఉంటుందని తెలిపారు. దత్తత కు సంబంధించిన పూర్తి సమాచారం కోసం అంగన్వాడి కేంద్రం, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ,శిశు గృహ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం , జిల్లా సంక్షేమ




అధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చు అని, లేదా ఆన్ లైన్ లో www.cara.nic.in అను వెబ్ సైట్ లో ఇంటి వద్ద నుండి దత్తత కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. ప్రభుత్వమే చట్టబద్ధంగా దత్తత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ కవిత, బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, చైల్డ్ లైన్ పద్మావతి, నాగరాజు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సంబరాలు

**హుజురాబాద్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను హుజురాబాద్ మునిసిపాలిటీ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అలాగే యాదగిరి నాయక్, బోరజాల శివకుమార్, మెరుగు కొండల్ రెడ్డి, తోగరు సదానందం, కొండ్రా జీవిత నరేష్, కల్లేపల్లి రమాదేవి, మారపల్లి సుశీల, ఉజ్మా నూరిన్ఇమ్రాన్, ప్రతాప మంజుల కృష్ణ, గనిశెట్టి ఉమామహేశ్వర్, మంద ఉమాదేవి రమేష్, వెన్నం పల్లి



భారాస పట్టణ శాఖ ఆధ్వర్యంలో కెసిఆర్ గారి జన్మ దిన వేడుకలు స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్ కేకు కట్ చేసి స్థానిక నాయకులకు కేకులు పంపిణీ చేశారు. కరోనాతో మృతి చెందిన వారి కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.1000 రూపాయల చొప్పున 70 మందికి కౌన్సిలర్ దండ శోభ, విక్రమ్ రెడ్డిల ఆధ్వర్యంలో నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బర్మవత్ కిషన్, కేసిరెడ్డి లావణ్య, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, తోట రాజేంద్రప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయకుమార్, సర్పంచ్ నిరోష కిరణ్, పార్టీ నాయకులు తాల్లపెల్లి రమేష్ గౌడ్, పంజాల కుమారస్వామి, చింత శ్రీనివాస్, చందా గాంధీ, పంజాల శ్రీధర్, ఫయాజ్, మధుకర్, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు, విద్యార్థులు, కార్ అసోసియేషన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సనత్ నగర్ రోడ్డు డివైడర్ పనుల్లో అవకతవకలు

- జోనల్ కమిషనర్ కు మాజీ మంత్రి మర్రి లేఖ
- డివైడర్ పనులను సందర్శించిన మాజీ మంత్రి

సికింద్రాబాద్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు): సనత్ నగర్ ప్రధాన రహదారిలో చేస్తున్న రోడ్డు డివైడర్ పనులు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు తమకు అనుకూలంగా డివైడర్ అలైన్ మెంట్ ను మార్పు చేసుకుంటున్నారని మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన స్థానికుల విజ్ఞప్తి మేరకు బీజేపీ నాయకులతో కలసి వెళ్ళి, అక్కడి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ మేరకు మాజీ మంత్రి జోనల్ కమిషనర్ రవికిరణ్ కు లేఖ రాశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...స్తానిక టీఆర్ఎస్ నేతలు తమ ఇష్టారాజ్యంగా కొన్ని చోట్ల మార్పులు చేశారని, రహదారి చివరికి, ఫతేనగర్ ఆర్.వో.బి వైపుకు వస్తున్నప్పుడు పునీత బార్, గణేశ్ వైన్స్ యజమాని బాల్ రెడ్డి కోరిక మేరకు డివైడర్ నిర్మాణంలో మార్పులు చేశారని ఆరోపించారు. తమ కస్టమర్ల పార్కింగ్ కోసం ఇలా చేశారన్నారు. డివైడర్ ఫతేనగర్ ఆర్.వో.బీ ల్యాండింగ్ కు చాలా దగ్గరగా ఉండటంతో పాటు దాని పక్కనే సర్వీస్ రోడ్డు కూడ ఉందని, ఇది టీ జంక్షన్ గా మారుతుందన్నారు. ఇది రాబోయే కాలంలో ట్రాఫిక్ కు తీవ్ర సమస్యగా మారనుందన్నారు.



రోడ్డు డివైడర్ పనిని తక్షణం నిలిపివేసి, తనిఖీ లు నిర్వహించి, రోడ్డు డివైడర్ అలైన్ మెంట్ సక్రమంగా చేయాలని, రోడ్డు మొత్తం విస్తరణకు ప్రణాళికలను మళ్ళీ రూపొందించేలా ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించవలసిందిగా డిమాండ్ చేశారు.

# మీరు-నేను కార్యక్రమంలో ఎమ్మెల్యే

**జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** జగిత్యాల్ రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో మీరు నేను కార్యక్రమంలో భాగంగా ఉదయం నుంచి ప్రతి వాడలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ అధికారుల ద్వారా వాటిని పరిష్కరిస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి,చింతల పల్లి లో నూతనంగా 1.50 లక్షలతో ఏర్పాటు చేసిన హై మాస్ లైట్ ప్రారంభించిన ఎమ్మెల్యే. అనంతరం గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన సందర్భంగా జాబితాపూర్ గ్రామంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో కొనసాగాలని



భగవంతుణ్ణి ప్రార్థించి కేక్ కట్ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

## యూనియన్ బ్యాంకును ప్రారంభించిన కలెక్టర్ యాస్మిన్ భాష

**జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంకు శాఖ కార్యాలయాన్ని, ఏటిఎంను శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ప్రారంభించారు. అదనపు కలెక్టర్ బీఎస్ లత తో కలిసి శుక్రవారం కలెక్టర్ బ్యాంకు శాఖ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... కలెక్టరేట్ లో పనిచేసే అధికారులకు, సిబ్బందికి, వివిధ అవసరాల నిమిత్తం వచ్చే జిల్లా ప్రజలకు ఈ బ్యాంకు ఉపయుక్తంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐడిఎం వెంకట్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ తదితరులతో పాటు కలెక్టరేట్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను జగిత్యాలలో ఘనంగా జరిపారు. జాతీయ ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ల



జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం జగిత్యాలలోని ధరూర్ రామాలయం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గడ్డం రమేష్ సీఎం బర్త్ డే కేక్ కట్ చేసి ఫీల్డ్ అసిస్టెంట్లకు తినిపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్రంలో మంచి పరిపాలన అందించాలని గడ్డం రమేష్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కాసం సంతోష్, జిల్లా కార్యదర్శి గౌడికర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు లక్ష్మీ, జిల్లాలోని అన్నీ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన డా. ఏ. శ్రీనివాస్

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇబ్రహీంపట్నం పరిధిలోని వేములకుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎ. శ్రీనివాస్ సందర్శించి , కంటి వెలుగు




శిబిరములో జరుగుతున్న కంటి పరీక్షల తీరును పర్యవేక్షించారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ..... 18 సంవత్సరాల వయస్సు పైబడిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశం వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. శిబిరానికి వచ్చేవారు తమ ఆధార్ కార్డు/ఎఫ్ఎస్సి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. రాజేందర్, ప్రజా ప్రతినిధి శ్రీ సున్నం సత్యం, వెంకటేశం హెల్త్ ఎడ్యుకేటర్ ఏఎన్ఎంలు సుజాత, సుప్రియ, ఎం.ఎల్.హెచ్.పి ఆకాంక్ష, రూపేష్, మనీషా, అభిషేక్, ఆశాలు, అంగన్వాడి, వీఆర్ఏలు, మొదలైన వారు పాల్గొన్నారు.

## కెసిఆర్ పుట్టినరోజు

### 1000 పరీక్ష ప్యాడ్ లు పంపిణీ చేసిన ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి

**జనగామ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో కెసిఆర్ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. బి.ఆర్.ఎస్. పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ పిఎసిఎస్ నర్మెట్ట చైర్మన్, జెఎస్టీవి యజమాని ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పెంబర్తి



బిసి రెసిడెన్సియల్ ప్రభుత్వ పాఠశాలలో మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, నర్మెట్ట ప్రభుత్వ పాఠశాలలకు 1000 పరీక్ష ప్యాడ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ బంగారు తెలంగాణగా మారిందని, కెసిఆర్ 100 సం,,లు ఆరోగ్యంతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగళంపల్లి రాజు, కౌశిక్, అబ్బాస్, అజయ్, అనిల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పశుపతినాథ్ స్వామి దేవస్థానము

### మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వల్బాపూర్ గ్రామంలో మహాశివరాత్రి మరియు సప్త మ వార్షికోత్సవం సందర్భంగా 3 రోజులు బ్రహ్మోత్సవాలు శివాలయములో నిర్వహిస్తున్నారు. ఈ రోజున ఉదయం 6 గంటల నుండి గణపతి పూజ మహా రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన,



గౌరీ దేవి అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకుమార్చనలు మరియు మహారుద్ర హోమాలు మరియూ భక్తులకు తీర్థ ప్రసాములు వితరణ కార్యక్రమాలూ నిర్వహించమని శ్రీ సిద్ధాంతి సదనిరంజన్ ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో శివాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు డా. భవనరుషి, బాబు, కొమురయ్య, అనంతరములు రవీందర్, లక్షన్ రావు, గణేష్, మహేందర్, నవీన్, శివ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు టన్నుల ఇ వేస్ట్ సామాగ్రి హైదరాబాద్ తరలింపు

### లయన్స్ గవర్నర్ కన్న పరశురాములు

**తొర్రూరు, ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** సుమారుగా రెండు టన్నుల ఇ వేస్ట్ సామాగ్రి శుక్రవారము హైదరాబాద్ తరలించినట్లు 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు తెలిపారు. లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో ఇ వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ నిర్వహించి అవిభక్త వరంగల్ జిల్లా పరిధిలో గల తొర్రూరు, వరంగల్, హన్మకొండ, డి.పి.ఎస్., జనగామ ప్రాంతాలలో జిల్లా కోఆర్డినేటర్



లయన్ కే. రాంగోపాల్ రెడ్డి సారథ్యం ద్వారా సేకరించిన ఈ వేస్ట్ మెటీరియల్ ఈ రోజు హైదరాబాద్ పంపినట్లు లయన్స్ గవర్నర్ కన్న పరశురాములు తెలిపారు. లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో ఇ వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ నిర్వహించి అవిభక్త వరంగల్ జిల్లా, డిల్లీ పబ్లిక్ స్కూల్ తో పాటు పలు విద్యా సంస్థలు , లయన్స్ క్లబ్ లు సేకరించిన తొలి విడత మెటీరియల్ ఈ రోజు హైదరాబాద్ ప్రధాన కేంద్రానికి పంపారు. కార్యక్రమంలో జిల్లా క్యాబినేట్ కోశాధికారి అల్లాడి ప్రభాకర్ రావు, రీజియన్ చైర్మన్ దోర్నాల వేంకటేశ్వర్లు, బీ బాయ్స్ అధ్యక్షుడు బి. బాలభర్వాజ్, ఇంకా డా బాలాజీ, డి. శ్రీనివాస్, బి. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. మన ఇళ్ళలో నిరూపయోగంగా వున్న పాత ఎలక్ట్రానిక్ వస్తువులు (మొబైల్ ఫోన్స్, టివిలు,లాప్ టాప్ లు, పవర్ బ్యాంక్స్, చార్జర్స్, మానిటర్స్, ప్రింటర్స్, గృహోపకరణాలు, కేబుల్స్ ఏవైనా ) ఇవ్వాలనుకునే వారు నిరంతరం కొనసాగనున్న ఈ కార్యక్రమము వివరాలకోసం జిల్లా కోఆర్డినేటర్ కటంగూరు రాంగోపాల్ రెడ్డి 9492447099 లో సంప్రదించ వచ్చునని లయన్స్ గవర్నర్ తెలిపారు.

# కారణజన్ముడు, కేసిఆర్ జన్మదిన వేడుకలు

### పేదలకు పండ్లు పంపిణీ

**వేలేరు ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మరిజె నర్సింగరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ కారాణజన్ముడు అని వారి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పీటీసీ చాద సరిత విజేందర్ రెడ్డి, జిల్లా ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ ఆంగోతు సంపత్, సర్పంచ్ లు కాయిత మాధవరెడ్డి, రవీందర్, కో ఆప్షన్ జానీ, బీఆర్ఎస్ మండల సమన్వయకర్తలు బిల్లా యాదగిరి, మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు గొవింద సురేష్, జోగు ప్రసాద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

### ఎమ్మెల్యే రాజయ్య

**వేలేరు ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు చనిపోయిన ప్రతి కుటుంబానికి పార్టీ పక్షాన ఇన్సూరెన్స్ చేసి రూ.2 లక్షల ప్రమాద బీమా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య అన్నారు. వేలేరు మండల కేంద్రానికి చెందిన బిల్లా రాజు గత కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు మృతిచెందారు. బిల్లా రాజు బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండటంతో రూ.2 లక్షల చెక్కును అతని భార్య విజయకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు ఈ ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తూ ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తున్నామన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా



కాపాడుకుంటామన్నారు. పార్టీ అధ్యక్షులు, సీఎం కేసీఆర్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకే ఈ బీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పీటీసీ చాడ సరిత, వైస్ ఎంపీపీ సంపత్, మండల పార్టీ అధ్యక్షుడు మరిజె నర్సింగరావు, యూత్ అధ్యక్షుడు గొవింద సురేష్, మండల సమన్వయకర్త రాజేశ్వర్ రెడ్డి, జోగు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గాడి తప్పిన జనగామ మున్సిపాలిటీ పాలన

**జనగామ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలో సబ్ జైలు పక్కన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ద్వారా క్లోరైడ్ వాటర్ బయటికి రావడం ద్వారా సుమారు 50 మంది వరకు రాత్రి దగ్గు, ఊపిరి ఆడకుండా అస్వస్థకు గురయ్యారు వారందరికీ వైద్యం అందించి అక్కడున్న ప్రజల ఆరోగ్యాన్ని



కాపాడాలి. ఈ సందర్భంగా సిపిఎం బృందం సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి, సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహలియా రాపర్తి రాజు సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్, రమావత్ నిత్య నాయక్ పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం, నాయకులు భాషపాక విష్ణు, సురేష్, గణేష్, కళ్యాణ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# థ్రిల్ సిటీలో ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

- హాజరైన పలువురు మంత్రులు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 69 వ జన్మదిన వేడుకలు శుక్రవారం పీవీ మార్గ్ లోని థ్రిల్ సిటీ లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, హోంమంత్రి మహమూద్ అలీ లు ముఖ్య అతిథులుగా హాజరై 69 కిలోల భారీ కేక్ ను కట్ చేశారు.డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, మంత్రులు గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు కె.కేశవరావు, ఎమ్మెల్సీలు ప్రభాకర్ రావు, ఎగ్గే మల్లేషం, సురభి వాణిదేవి, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, ముఠా గోపాల్, కార్పొరేషన్ చైర్మన్ లు అనిల్ కుమార్, కోలేటి దామోదర్, సోమా భరత్ కుమార్ గుప్తా, దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, గ్యాదరి బాలమల్లు, రాంచందర్ నాయక్ లు పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కళాకారుల ఆట పాట ఎంతో ఆకట్టుకున్నాయి. అదేవిధంగా జబర్దస్త్ కళాకారులు రాజమౌళి, అప్పారావు, కార్తీక్, నవీన్, తన్మయి బృందం చేసిన కామెడీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కడుపుబ్బ




నవ్వించింది. అదేవిధంగా కేసీఆర్ జీవిత చరిత్ర, రాజకీయ నేపథ్యంతో రూపొందించిన డాక్యుమెంటరీ ని వీక్షించారు.

## సిఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

# తెలిపిన ఎల్కతుర్తి మండల శాఖ

- హాజరైన హనుమకొండ జడ్పీ చైర్మన్ డా. మారేపల్లి సుధీర్ కుమార్

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 17 ( ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన%శీ% సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఉద్యమమే ఊపిరిగా స్వరాష్ట్రాన్ని సాధించిన చారిత్రక యుగపురుషుడు సాధించిన తెలంగాణను స్వర్ణమయం చేస్తున్న సుపరిపాలకుడు! అఖండ భారతావనికి మార్గదర్శకుడు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ లక్ష్యసాధకుడు! దేశ్ కీ నేత సిఎం కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పో రెడ్డి రవీందర్ రెడ్డి రైల్వే బోర్డు సభ్యులు యేల్తురి స్వామి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బూరుగుల రామారావు ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిషాల వినయ్ గౌడ్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గోలి అఖిల్ పటేల్ మండల కార్యదర్శి. జడ్పన్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్ జాగృతి మండల అధ్యక్షులు గోడిశాల విక్రం గౌడ్ మండల మహిళా అధ్యక్షురాలు మేకల కోమల వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు పిట్టల మహేందర్, గుండ ప్రతాప్




రెడ్డి సాంబమూర్తి, దుగ్యాని సమ్మయ్య, సాతురి చంద్రమౌళి రాజేశ్వరరావు, భద్రయ్య, వెంకన్న, వెంకటేష్ యాదవ్ అల్లకొండ రాజు, జంగం రాజు, వీరస్వామి, యూత్ నాయకులు మహిపాల్ రెడ్డి ఈర కమలాకర్, వంచనగిరి స్వామి యేల్తూరీ సురేష్, గణేష్, సుర సాంబరాజు, కొంగ ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం

# ఆడుతున్న ప్రభుత్వం, అధికారులు

**జనగామ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** క్లోరిన్ వాయువు లీకై ప్రమాదం ఏర్పడిన వెంటనే జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్యతో సూపరింటెండెంట్, ఆర్.ఎం.తో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సరైన వైద్య సౌకర్యాలు అందించాలని ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య కోరారు. జనగామ పట్టణంలో క్లోరిన్ లీకై జరిగిన ప్రమాద స్థలాన్ని జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి, జనగామ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫోర్ లీడర్ వంగాల కల్యాణి మాట్లాడుతూ.... కమీషన్ ను ఎలా ప్రమాదం జరిగింది అని వివరణ అడగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారన్నారు. జనగామ లో క్లోరిన్ గ్యాస్ లీకేజీ సంఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం నిర్లక్ష్యంతో వందలాది మంది ప్రాణాలకు ప్రమాదం తప్పిందన్నారు. మిషన్ భగీరథ కాంట్రాక్టు నిర్లక్ష్యం కూడా ఉందని అన్నారు. క్లోరిన్ లీకైన ఈ ప్రాంతంలో సిలిండర్ ఎన్ని సంవత్సరాలుగా ఉంటున్నది దాని తరలింపులో ఎవరైనా నిర్లక్ష్యం వహించారా? అన్నదానిపై పూర్తిస్థాయి విచారణ జరగాలని, బ్లీచింగ్ ను, క్లోరిన్ ను వాటిని ల్యాబ్ పర్యవేక్షణలో వినియోగిస్తున్నారా లేదా అన్నదానిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షుడు మోటే శ్రీనివాస్, జనగామ పట్టణ యూత్



కాంగ్రెస్ అధ్యక్షులు యండి మాజిద్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, మైనార్టీ సెల్ నాయకులు జాఫర్ షరీఫ్, తాటి కనుకస్వామి, మహేశ్వరం శ్రీనివాస్, సుల్తాన్ గోవింద రెడ్డి, పిట్టల రాజు, ఇమ్మడి భాస్కర్ రెడ్డి, పులిగిల్ల శివయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిట్ (వరంగల్) లో క్యూరా 13వ ఎడిషన్ ప్రారంభం

**హన్మకొండ ఫిబ్రవరి 17 ( ప్రజామంటలు):** క్యూరా'23: క్యూరా 13వ ఎడిషన్ ను ప్రొఫెసర్ ఎన్వి రమణారావు, డైరెక్టర్ ఎన్ఐటి వరంగల్, ఐఐఎం బెంగళూరు డైరెక్టర్ ప్రొఫెసర్ రిషికేష్ కృష్ణన్, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ప్రొఫెసర్ పులి రవికుమార్ ,రమా దేవి, స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ హెడ్, డాక్టర్ పిఆర్సి గోపాల్, ఫ్యాకల్టీ అడ్వైజర్, తేజస్విని, స్టూడెంట్ కోఆర్డినేటర్ సమక్షంలో ప్రారంభించారు. క్యూరా'23 ఈ ఉదయం రామన్ హాల్, సెమినార్ హాల్స్ కాంప్లెక్స్, ఎన్ఐటిడ వరంగల్లో ప్రారంభించారు. ఆలోచనాత్మకతను సూచించే క్యూరా 2009 నుండి నిర్వహించబడుతోంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ డైరెక్టర్ ప్రొ. రిషికేష్ టి. కృష్ణన్ మేనేజ్మెంట్ రంగాల్లోని ఆవిష్కరణలపై ప్రారంభోపన్యాసంలో తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ట్విన్స్ వంటి తాజా సాంకేతికతలకు సంబంధించిన అనేక ప్రాక్టికల్ ఉదాహరణలను పంచుకోవడానికి ఒక వేదికను రూపొందించినందుకు ఆర్గనైజింగ్ బృందాన్ని ఆయన అభినందించారు. మేనేజ్మెంట్ విద్యార్థులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంపై నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వీ రమణారావు మాట్లాడారు. మేనేజ్మెంట్ విద్యార్థులు ఆవిష్కరణలపై దృష్టి సారించాలని అన్నారు. ఇందులో పాల్గొనేవారికి గొప్ప అభ్యాస అనుభవాన్ని ఆయన ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా కేరళ, ఢిల్లీ, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, జార?ండ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి బిజినెస్ స్కూల్స్ నుండి 245 మంది



విద్యార్థులు పాల్గొంటున్నారు. రెండు రోజులలో, ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్సెస్, ఆపరేషన్స్, మార్కెటింగ్ మరియు కన్సల్టింగ్ లో 6 ఈవెంట్లు జరుగుతున్నాయి.

# సీఎం పుట్టినరోజు, రక్తదానం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్,

### ఇంఛార్జి మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్

**జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** ఇండియన్ రెడ్ క్రాస్ – జగిత్యాల జిల్లా సొసైటీ ఆధ్వర్యంలోముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు






పుట్టినరోజు సంధర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, లైబ్రరీ చైర్మన్ డా చంద్రశేఖర్ గౌడ్. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ఎమ్మెల్యే మరియు ఇంఛార్జి మున్సిపల్ చైర్మన్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, డిఎంహెచ్ఒ శ్రీధర్, ఆర్ఎంఒ శశికాంత్, రెడ్ క్రాస్ సభ్యులు మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్, టివి సూర్యం, వేణు గోపాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్లబండిపై శివరాత్రి జాతరకు...

### 148 ఏండ్ల ఆచారం, ఇంకా నేటికి కొనసాగింపు...

### బన్సీలాల్ పేట నుంచి కీసర కు ...

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 17 ( ప్రజామంటలు):** కాలం మారింది...కాలినడక పోయి సైకిళ్ళు, బైక్ లు, బస్సులు,కార్లు, రైళ్ళు వచ్చాయి. కాని అనాదిగా వస్తున్న తమ ఎడ్లబండి యాత్రను మాత్రం మరిచేది లేదంటున్నారు. అంగముత్తు వంశస్తులు. గత 148 ఏండ్లుగా వస్తున్న ఈ ఆచారాన్ని ఇంకా కొనసాగిస్తున్న అంగముత్తు ఫ్యామిలీ మెంబర్స్ ఇప్పటికీ ప్రతి ఏడాది మహాశివరాత్రి జాతర కు కీసర శైవ క్షేత్రానికి ఎడ్ల బండిలో వెళు





న్నారు..బన్సీలాల్ పేట డివిజన్ ఐడీహెచ్ కాలనీకి చెందిన అంగముత్తు శ్రీనివాస్ మాట్లాడుతూ..తమ తాత అంగముత్తు 148 ఏండ్ల క్రితం ఎడ్లబండితో సిటీనుంచి కీసరకు శివరాత్రి జాతరకు వెళ్ళుండేవారని, అప్పటి నుంచి తమ వంశస్తులు ఇదే ఆచారాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. శు క్రవారం ఐడీహెచ్ కాలనీ నుంచి ఎడ్లబండి పై కీసరకు ఉమ్మడి ఫ్యామిలీ మెంబర్స్ తో కలసి వెళ్ళిన వీరు 3 రోజుల పాటు కీసరలోనే బస చేస్తామన్నారు. ఎడ్ల బండిపై ప్రయాణం చేస్తుంటే అదో అనుభూతి అని వారు చెబుతున్నారు..

# బన్సీలాల్ పేట లో ఉచిత మెగా వైద్య, ఆరోగ్య శిబిరం

### 262 మందికి వైద్య పరీక్షలు, మందులు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ బాబుజగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ లో శుక్రవారం కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద జనహిత సేవా ట్రస్ట్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించింది. హెల్త్ క్యాంపును స్థానిక కార్పొరేటర్ కుర్మ హేమలత ప్రారంభించారు. నారాయణ మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి జనరల్ మెడిసన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, గైనకాలజీ వైద్యులు శిబిరాన్ని సందర్శించిన 262 మందికి బీపీ, హెచ్.జీ,



డయాబెటిస్, ఫిజియోథెరపీ,ఈసీజీ వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ కార్పొరేట్ అఫైర్స్ వైస్ ప్రెసిడెంట్ పీసపాటి రవికుమార్, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను కూడ ఇచ్చిన నిర్వాహకులకు స్థానిక బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# పొలేస్తేశ్వర దేవాలయం సింహద్వారం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే.

**జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ జన్మదినం సందర్భంగా జగిత్యాల రూరల్ మండలం పోలాస గ్రామ పొలేస్తేశ్వరా దేవాలయం సింహ ద్వారం ను



ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్,ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ కొండల్ రావు, కో ఆప్షన్ జావిధ్, ఆలయ కమిటీ సభ్యులు షేర్ల మహేష్, రంగు రాజయ్య, గంగరాజం, వినీత, భూమయ్య, చిన్న మల్లయ్య, డా. పుట్ట నాగరాజు, అశోక్, గుండేటి బేబీ రాణి, తిరుపతమ్మ, పాక్స్ డైరెక్టర్ పోచమల్లు, శ్యామ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్లోరిన్ సిలిండర్ లీకై దాదాపు 200 మందికి పైగా అస్వస్థత

### స్పందించని స్థానిక ఎమ్మెల్యే

### మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి

**జనగామ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** పట్టణంలో క్లోరిన్ సిలిండర్ లీకై దాదాపు 200 మందికి పైగా అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైన స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం అత్యంత బాధాకరమైన విషయమని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని, జనగామ పట్టణంలో రక్షిత మంచినీటిని సరఫరా చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అస్వస్థతకు గురైన స్థానిక ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి అయ్యే చికిత్స ఖర్చు ప్రభుత్వమే భరించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసు కోవాలని సూచించారు. రానున్న వేసవి దృష్ట్యా పట్టణ ప్రజలకు రక్షిత మంచినీటిని సరఫరా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని, పట్టణ ప్రజలు మంచినీటిని అనునిత్యం కొనుక్కుని తాగుతున్నారని, బీదవారు అనేక ఇబ్బందుల పాలవుతున్నారని, స్థానికేతారుడు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ప్రజలకు తాగునీటి సరఫరా గాని, అభివృద్ధి పనులు గాని పట్టించుకోవడం లేదని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.



# అక్కన్నపేట్‌లో కేసిఆర్ జన్మదిన వేడుకలు

**అక్కన్నపేట్ 17 ఫిబ్రవరి (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 69 వ జన్మదిన వేడుకలను అక్కన్నపేట్ ఎంపీపీ మాలోత్ లక్ష్మీబీలు నాయక్ అక్కన్నపేట్ జెడ్పిటిసి భూక్య మంగా, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు



అక్కన్నపేట్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... భవిష్యత్ కాలంలో కేసీఆర్ గారు భావి భారత ప్రధానిగా చరిత్ర సృష్టిస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట్ బిఆర్ఎస్ అధ్యక్షులు పెసరు సాంబరాజు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కందుల రామ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బిల్లు నాయక్ సర్పంచులు బొమ్మగాని రాజేశం, గద్దల రమేష్, ఎంపీటీసీ వేముల శ్రీనివాస్. రాష్ట్ర విద్యార్థి విభాగం సెక్రటరీ సూరంపల్లి పరశురాములు, యూత్ అధ్యక్షులు చిట్యాల సంపత్, విద్యార్థి విభాగం అధ్యక్షులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సింపుల్‌గా నడిచిన సార్ కథ !

బాలగంగాధర్ తిలక్ అలియాస్ బాలు (ధనుష్) ఒక ప్రైవేటు కాలేజీలో జూనియర్ లెక్చరర్. అతను పని చేసే విద్యాసంస్థల అధినేత త్రిపాఠి (సముద్రఖని).. ఫీజుల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వ తీసుకొస్తున్న కొత్త నిబంధన ప్రైవేటీ కాలేజీల మనుగడకు ప్రమాదంగా మారుతుందన్న ఆందోళనతో ఒక ఎత్తుగడ వేస్తాడు. ఆదరణ కోల్పోతున్న ప్రభుత్వ కాలేజీలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటిస్తాడు. అందులో భాగంగా తమ కాలేజీల్లో పని చేసే థర్డ్ గ్రేడ్ లెక్చరర్లను ప్రభుత్వ కళాశాలలకు పంపిస్తాడు. ఈ క్రమంలో బాలు సిరిపురం లోని ప్రభుత్వ కాలేజీకి వెళ్తాడు. కానీ అక్కడ అతడికి చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయి. కాలేజీలో ఒక్క స్టూడెంట్ కూడా ఉండదు. రకరకాల కారణాలతో కాలేజీకి దూరమైన విద్యార్థులను ఒప్పించి క్లాస్ రూంకు తీసుకొచ్చిన బాలు.. వారితో ఏం సాధింపజేశాడు? త్రిపాఠి ఎత్తుగడకు ఎలా అడ్డుకట్ట వేశాడు అన్నది మిగతా కథ. హీరో పాత్ర చిత్రణ కొంచెం తేడాగా ఉంటేనే విజిల్స్ పడుతున్న ఈ రోజుల్లో.. ఒక పల్లెటూరికి చెందిన పిల్లలకు చదువు చెప్పి వారిని ఉన్నత విద్యావంతుల్ని చేయడానికి పాటు పడే ఒక ఉపాధ్యాయుడి కథ చెప్పాలని యువ దర్శకుడు వెంకీ అట్లూరికి అనిపించడం.. ఆ పాత్ర చేయడానికి తమిళ స్టార్ హీరో ధనుష్ ముందుకు రావడం.. నమ్మి సితార సంస్థ పెట్టుబడి పెట్టడం ఆశ్చర్యం కలిగించే విషయాలే. ఐతే నిజాయితీగా చేసే ఏ ప్రయత్నం అయినా.. ప్రేక్షకులను మెప్పిస్తుందనడానికి 'సార్' రుజువుగా నిలుస్తుంది. ఇదేమీ క్రేజీగా అనిపించే సినిమా కాదు.. ఈ కథ అంత కొత్తగా ఏమీ అనిపించదు.. కథనంలో పెద్ద సర్‌ప్రైజులు ఉండవు.. సినిమా అంతా అంచనాలకు తగ్గట్లే సాగిపోతుంది. కానీ అందరూ కనెక్ట్ అయ్యే కథ.. ఆ కథను నిజాయితీగా చెప్పిన విధానం.. ధనుష్ పెర్ఫామెన్స్.. సరిగ్గా పండిన ఎమోషన్లు 'సార్'ను నిలబెట్టాయి. పేద విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇచ్చి ఐఐటీయన్లను చేసిన సూపర్ 30 ఆనంద్ జీవిత కథ ఆధారంగా హిందీలో హృతిక్ రోషన్ ప్రధాన పాత్రలో 'సూపర్ 30' సినిమాకు సౌత్ వెర్షన్ లాగా చెప్పొచ్చు. కథ పరంగా దాంతో దీనికి చాలా పోలికలు కనిపిస్తాయి. ఆ కథనే కొంచెం అటు ఇటు మార్చి దక్షిణాది ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లు ఇంకాస్త 'కమర్షియలైజ్' చేశాడు వెంకీ అట్లూరి. కథ ఔచిత్యాన్ని దెబ్బ తీసే మసాలాల జోలికి వెళ్లకుండా కథే ప్రధానంగా సినిమాను నడిపించిన విధానం ఈ సినిమాకు ఒక ప్రత్యేకతను చేకూర్చింది. ఇక సన్నివేశాలు కూడా మరీ కొత్తగా కూడా అనిపించవు. కానీ ప్రేక్షకులను ఆశ్చర్యపరచకపోయినా.. ఆలోచింపజేసే.. కన్విన్సింగ్ గా అనిపించే సీన్లతో సినిమాను ముందుకు తీసుకెళ్లగలిగాడు వెంకీ. హీరోకు ఒక పెద్ద లక్ష్యం ఏర్పడడంతో ముగిసే ప్రథమార్ధం తర్వాత.. కమర్షియల్ ఫార్మాట్ ప్రకారం రెండో అర్ధం అతడికి ఎదురయ్యే అడ్డంకులు.. వాటిని అతను ఛేదించే నేపథ్యంలో ముందుకు సాగుతుంది. ఒక కొత్త మార్గంలో పిల్లలకు పాఠాలు చెప్పడం.. వారు తమ లక్ష్యాన్ని అందుకునేలా చేయడం.. ఈ క్రమం ఆసక్తికరంగా సాగుతుంది. హీరో పాత్ర ఔన్నత్యాన్ని చాటేలా పతాక సన్నివేశాలను హృద్యంగా.. ఉద్వేగభరితంగా తెరకెక్కించారు. ప్రేక్షకులకు బోర్ కొట్టించకుండా సమయం గడిచిపోయేలా చేయడంలో 'సార్' విజయవంతం అయింది. ధనుష్ ఎంత మంచి నటుడో చెప్పడానికి 'సార్' మరో ఉదాహరణగా నిలుస్తుంది. విలన్ పాత్రలో సముద్రఖనికి పెద్దగా చేయడానికేమీ లేకపోయింది. విద్యార్థుల పాత్రల్లో కనిపించిన అబ్బాయిలు.. అమ్మాయిలు అందరూ బాగా చేశారు. సాయికుమార్ తన అనుభవాన్ని చాటాడు.



# కలెక్టర్ కార్యాలయం ముందు విద్యార్థి నాయకుల ధర్నా

**జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ జగిత్యాల కౌన్సిల్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జగిత్యాల జిల్లా కార్యదర్శి అక్రమ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో బాలికల బీసీ హాస్టల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్నారని వారికి సరిపడ గదులు లేవని అదనపు హాస్టల్స్ ఏర్పాటు చేయాలని ఇరుకు గదులలో విద్యను అభ్యసిస్తున్నారు. అదనపు హాస్టల్ లేకపోవడం వల్ల పేద విద్యార్థులకు హాస్టల్ విద్య అందని ద్రాక్షగా మిగిలిపోయింది అన్నారు. జిల్లాలో అధికారులు మారుతున్న విద్యార్థుల సమస్యలు మాత్రం మారడం లేదన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో అధిక సంఖ్యలో విద్యార్థులు జిల్లా కేంద్రంలో హాస్టల్ విద్య కోసం అని అప్లై చేసుకుంటే కొంది మందికి మాత్రమే సీటు పొందే పరిస్థితి ఉంది తక్షణమే జిల్లా నగర కేంద్రంలో అదనపు బీసీ గర్ల్స్ కాలేజ్ హాస్టల్, ఎస్టీ గర్ల్స్ కాలేజ్ హాస్టల్ మరియు ప్రీమెట్రిక్ హాస్టల్లు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మెను తగ్గించారని ఆవేదన వ్యక్తం చేస్తు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్- కాస్మొటిక్ చార్జీలు పెంచాలి. అధికంగా పరీక్షల ఫీజులు పెరగడం దానికి అనుగుణంగా స్కాలర్ షిప్ ఫీజులు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతీ నెల అమ్మాయిలకు మెడికల్ కిట్స్ అందించాలి. వార్డెన్లు చాలా వరకు ఇంచార్జులతో నడుస్తున్నాయి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి. అనంతరం అదనపు కలెక్టర్ మంద మకరందు కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, సహాయ కార్యదర్శి వంశీ, నాయకులు మహేందర్, వినోద్, పవన్ రాహుల్ గర్ల్స్ కమిటీ అధ్యక్షురాలు అంజలి నాయకులు గౌతమి, సుచిత్ర, రచన, తిరుమల, అక్షయ, నితిష విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలు

**గొల్లపల్లి ఫిబ్రవరి 17(ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ 69 వ జన్మదిన వేడుకలు గొల్లపల్లి మండలంలో బిఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. ఎనిమిదిన్నర ఏళ్ల తెలంగాణ అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలు ఆద్యుడు కారణజన్ముడు తెలంగాణ పితామహుడు సీఎం కేసీఆర్ అంటూ వక్తలు కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథకంలో ఉంచాలని అభిలాషించారు. మండల కేంద్రంలో తోపాటు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు జన్మదిన వేడుకలను అట్టాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఫోరం జిల్లా చైర్మన్ డాక్టర్ డా" సుంకుసాని రాసుమన్ రావు ఎంపీపీ శంకరయ్య జెడ్పిటిసి జలంధర్ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం మార్కెట్ చైర్మన్ హను మ్మ%శీ% డ్లు, వైస్ చైర్మన్ లింగారెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి బాబు, పట్టణ శాఖ అధ్యక్షుడు జలంధర్, యూత్ మండల శాఖ అధ్యక్షులు రవీందర్, ఉపాధ్యక్షులు కూన రాజేందర్ ప్రధాన, కార్యదర్శి గొల్లపల్లి ఉప సర్పంచ్ రాజశేఖర్, టిఆర్ఎస్వి మండల శాఖ అధ్యక్షులు చందు, సర్పంచ్ల ఫోరం మండల శాఖ అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు రవీందర్, చందోలి సింగిల్ విండో చైర్మన్ వెంకట మాధవరావు, ఆయా గ్రామాల పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి

**ధర్మపురి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** మండలంలోని దోనూర్ ,జైన గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బొల్లం జగన్మోహన్ రెడ్డి శుక్రవారం నాడు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మనబడి ప్రాజెక్టు కింద జరుగుతున్న పనులను పర్యవేక్షించి పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అదేవిధంగా జైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పర్యవేక్షించి అక్కడ జరుగుతున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులకు తగు సూచనలు ఇస్తూ నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందివ్వాలని సూచించారు. అదేవిధంగా మన ఊరు – మనబడి స్కీం కింద ఎంపికైన మోడల్ పాఠశాలలే కాకుండా మిగతా అన్ని పాఠశాలలో కూడా పనులు వేగవంతం చేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంట ధర్మపురి మండల విద్యాధికారి బత్తుల భూమయ్య, ఏఈ భోగ సతీష్, ప్రధానోపాధ్యాయులు కాశెట్టి రమేష్, గడిపెల్లి అనూష, బక్కశెట్టి రవీందర్, భాస్కర్ తదితరులు ఉన్నారు.



### కిసాన్ మోర్చా నూతన పరిశోధన, విధాన విభాగం

# జిల్లా కన్వీనర్‌గా వేముల కరుణాకర్ రెడ్డి

**జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా నూతన పరిశోధన, విధాన విభాగం జగిత్యాల జిల్లా కన్వీనర్ గా వేముల కరుణాకర్ రెడ్డిని జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి నియామకము చేశారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ధర్మపురి మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన వేముల కరుణాకర్ రెడ్డి కిసాన్ మోర్చాలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్న నేపథ్యంలో బిజెపి కిసాన్ మోర్చా మరింత బలోపేతానికి కృషిచేస్తారని, నూతన విధానాలను వివరిస్తూ బిజెపి బలోపేతానికి తోడ్పడుతుందని ఈ నియామకాన్ని చేపట్టడం జరిగిందని గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. తన నియామకానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి, ఎంపీ అర్వింద్, జిల్లా అధ్యక్షులు మొరపెల్లి సత్యనారాయణ రావు, రైతు నాయకుడు పన్నాల తిరుపతి రెడ్డిలకు ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి, రూరల్ అధ్యక్షులు నరసింహారెడ్డి, మ్యాకల మల్లేష్ యాదవ్, కొట్టాల మోహన్ రెడ్డి, బందెల మల్లన్న, కోల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# హరితహారం, నర్సరీలు, కంటి వెలుగు క్యాంపును పరిశీలించిన కలెక్టర్

**జనగామ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** హరితహారం, నర్సరీలను, కంటి వెలుగు క్యాంపులను జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య పరిశీలించారు. శుక్రవారం లింగాల గణపురం మండలం కుందారం గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నర్సరీలను అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. వచ్చే హరితహారానికి సరిపడా మొక్కలను సిద్ధంగా ఉంచాలని, నర్సరీల నిర్వహణ క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆయన అన్నారు. దేవరుప్పల మండలం సింగరాజు పల్లి గ్రామంలో మహిళా కుట్టు శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం జనగామ మండలం పెంబర్తి గ్రామంలో కంటి వెలుగు క్యాంపులు పరిశీలించి పరీక్షల కోసం వచ్చిన లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. పరీక్షలను బట్టి డిమాండ్ కనుగుణంగా కళ్లద్దాలను సిద్ధం చేయాలని పరీక్షల కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి రామ్ రెడ్డి, జనగామ తాసిల్దార్ బి. రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### నేడు తెరపైకి వస్తున్న

# వినరో భాగ్యము విష్ణుకథ

విభిన్నమైన సినిమాలతో హీరోగా మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న..యంగ్ హీరో కిరణ్ అబ్బవరం గత ఏడాది 'సెబాస్టియన్ పీసీ 524' 'సమ్మతమే' 'నేను మీకు బాగా కావాల్సిన వాడిని' అంటూ బ్యాక్ టు బ్యాక్ మూడు సిసినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. అయితే ఇందులో ఏ ఒక్క సినిమా కూడా కిరణ్ అబ్బవరంకు సక్సెస్ ని



అందించలేకపోయింది. దీంతో ఈసారి ఎలాగైనా హిట్ ని తన ఖాతాలో వేసుకోవాలన్న ఆలోచనతో ఓ విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుస్తున్నాడు. కిరణ్ అబ్బవరం నటించిన తాజాచిత్రం 'వినరో భాగ్యము విష్ణుకథ'. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కశ్మీర పరదేశి హీరోయిన్. స్టార్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ పై బన్నీ వాసు ఈ మూవీని నిర్మించారు. ఇప్పటికే ప్రచార చిత్రాలతో ఆకట్టుకున్న ఈ సినిమాని శివరాత్రిని పురస్కరించుకుని శనివారం 18న విడుదల చేస్తున్నారు. ధనుష్ 'సార్' 17న విడుదలైన కారణంగా ఈ మూవీ రిలీజ్ ని ఒక్క రోజు పోస్ట్ పోన్ చేసి 18న విడుదల చేస్తున్నారు. టీజర్ ట్రైలర్ ప్రచార చిత్రాలకు మంచి ఆదరణ లభించింది. సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. ధనుష్ హీరోగా వెంకీ అట్లూరి రూపొందించిన 'సార్' ఫిబ్రవరి 17న శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ రిలీజ్ కు ఒక్క రోజు ముందు ప్రీమియర్ షోలని కండక్ట్ చేశారు. రిస్క్ అని తెలిసిన మేకర్స్ చేసిన ప్రయత్నానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ ఫార్ములా వర్కవుట్ కావడంతో కిరణ్ అబ్బవరం నటించిన 'వినరో భాగ్యము విష్ణుకథ'కు కూడా ఇదే స్ట్రాటజీని అమలు పరుస్తున్నారు. ఇందుకోసం హైదరాబాద్‌లో మూడు పెయిడ్ ప్రీమియర్ షోలని మేకర్స్ ప్లాన్ చేశారు. ఆ మూడు థియేటర్లకు సంబంధించిన ప్రీమియర్స్ తప్ప మిగతా ఏరియాలలో అడ్వాన్స్ బుకింగ్స్ ని ఓపెన్ చేసేశారు. అంతే కాకుండా ఏపీ తెలంగాణల్లో ప్రత్యేక షోలని కూడా ఏర్పాటు చేయబోతున్నారని తెలిసింది. ఈ మూవీపై గీతా ఆర్ట్స్ 2 అల్లు అరవింద్ బన్నీవాసుతో పాటు హీరో కిరణ్ అబ్బవరం కూడా ఫుల్ కాన్ఫిడెన్స్ తో వున్నాడట.

## వచ్చే యేడే పట్టాలకెక్కనున్న మహేశ్ సినిమా

### ఆస్కరా వేటలో అమెరికాలో బిజీగా జక్కన్న

సూపర్ స్టార్ మహేష్‌తో జక్కన్న రాజమౌళి భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కి సన్నాహాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఆఫ్రికన్ ఫారెస్ట్ నేపథ్యంలో అడ్వెంచర్ థ్రిల్లర్ చిత్రంగా తెరకెక్కించబోతున్నారు. 2024 మిడ్‌లో ఈ చిత్రాన్ని సెట్స్ పైకి తీసుకెళ్లనున్నారు. ఇప్పటికే స్టోరీ లాక్ అయింది. అయితే రాజమౌళి ప్రస్తుతం 'ఆర్ ఆర్ ఆర్' కి ఆస్కార్ అవార్డు తెచ్చే పనుల్లో బిజీగా ఉండటంతో మహేష్ ప్రాజెక్ట్ పై సీరియస్ గా పనిచేయడం లేదు. కొన్ని నెలలుగా అమెరికాలోనే తిష్ట వేసి అవార్డు కోసం శతవిధాల తన



వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన శ్రమకి తగ్గ ఫలిం దిశగానూ అడుగులు పడుతున్నాయి. అయితే మార్చి నెలాఖరుకల్లాఖాళీ అవుతాను. మార్చి 13న జరిగే లాస్ ఎంజెల్స్ ఆస్కార్ అవార్డు వేడుకల ప్రకటన అనంతరం రాజమౌళి ఇండియాకి తిరిగి రానున్నారు. ఆ తర్వాత కొద్ది రోజులు విశ్రాంతి తీసుకుని మహేష్ సినిమా పనుల్లో బిజీ కానున్నారు. అంటే ఏప్రిల్ నుంచి ఆ సినిమాకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభమవుతాయని సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. నటీనటులు..సాంకేతిక నిపుణులు..అవసరమైన విదేశీ బృందం సహా అన్ని విషయాలపై ఏప్రిల్ లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం. ఈసారి గతంలా కాకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని....ఎన్ని అడ్డంకులు ఎదురైనా వేసుకున్న ప్రణాళిక తప్పక అమలు పరచాయలని జక్కన్న ఉన్నట్లు సమాచారం. 'బాహుబలి'..'ఆర్ ఆర్ ఆర్' విషయంలో దొర్లిన తప్పిదాలు దొర్లకుండా మహేష్ చిత్రాన్ని అనుకున్న తేదికి రిలీజ్ చేసేలా ప్రణాళికలు వేస్తున్నట్లు తెలిసింది. అలాగే సినిమా షూటింగ్ ఎక్కువగా భాగం ఆఫ్రికా ఖండంలోనే ఉంటుందని సమాచారం. అవసరం మేర హైదరాబాద్ లో కొన్ని సెట్స్ వేసి పూర్తి చేయాలన్నది ప్లాన్ గా తెలుస్తోంది. ఈ కథని కూడా ఓ ఫ్రాంచైజీలా మలిచే అవకాశం ఉందని సోర్సెస్ చెబుతున్నాయి.

## ఆదిపురుష్ కోసం కసరత్తు

### శ్రీరామనవమి రోజు మరో టీజర్

ప్రభాస్ హీరోగా, ఓం రౌత్ డైరెక్షన్ లో తెరకెక్కుతోన్న చిత్రం ఆదిపురుష్ రామాయణం అధారంగా రూపొందుతోంది. ఈ చిత్రంలో ప్రభాస్‌కు జోడీగా కృతిసనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. సైఫ్ అలీఖాన్ రావణాసురుడిగా కనిపించనున్నాడు. దాదాపు రూ.500 కోట్లతో ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. అయితే ఇప్పటికే రిలీజైన టీజర్ అభిమానులతో పాటుగా సినీ లవర్స్ ను తీవ్రనిరాశకు గురిచేసింది. అంతేకాకుండా పలు వివాదాలకు కూడా దారితీసింది. ఇప్పుడు ఈ సినిమా నుంచి మేకర్స్ మరో టీజర్ ను రిలీజ్ చేయనున్నట్లుగా తెలుస్తోంది. శ్రీరామనవమి సందర్భంగా రెండో టీజర్‌ను విడుదల చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తుందట. ఈ సారి ఎలాంటి వివాదాలకు చోటువ్వకుండా అందరనీ ఆకట్టుకునే విధంగా టీజర్‌ను కట్ చేసేలా ప్రయత్నాలు చేస్తున్నారట మేకర్స్. కాగా ఈ చిత్రాన్ని జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com